*Issued on* 12—11—59

Vol I
No 5

20th February, 1959.
(Friday)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

PART II - Proceedings other than Questions and Answers

CONTENTS

PAGES

Business of the House [ 211-213 ]

Government Bill—

The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1959
—Discussion not concluded [ 213-226 ]

Business of the House [ 226 ]

Presentation of Budget for the year 1959-60 [ 226-332 ]

Note —*at the commencement of the speech denotes confirmation not received in time from the Member

Printed By Nagarjuna Printing Works, Hyderabad
For The Director Government Press, Hyderabad

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II – Proceedings other than Questions and Answers]*

OFFICIAL REPORT

---

*Twenty-ninth day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 20th February, 1959

The House met at Half Past Eight of the Clock

*[Mr. Speaker in the Chair]*

Questions and Answers

*[ See Part I ]*

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ జాగర్లమూడి రామకోటయ్యగారు కాంగ్రెసు నుంచి resign చేశారు Democratic party లో చేరామని వ్రాశారు కాబట్టి Democratic party లో వారు కూర్చుంటారన్న మాట Dr Nageswara Rao గారు 'నేను కాంగ్రెసు పార్టీలో నుంచి resignation ఇచ్చాను నాకు Opposition Benches లో సీటు ఇవ్వమని' ఉత్తరం వ్రాశారు Opposition లో seat ఇస్తాను

రెవిన్యూమంత్రి (శ్రీ కె. వెంకటరావు) . Independents తో బాటు కూర్చుంటారా?

మిస్టర్ స్పీకర్ Independent అన్న మాటప్రస్తుతం ఏ పార్టీలో చేరలేదు Oppositionలో seat యివ్వమన్నారు. That is all Independent అన్న మా టప్రస్తుతం

తర్వాత Business Advisory Committee లో తీర్మానించినట్లుగా ఈవేళ question hour ఉండదు. Assembly సమావేశాలు 21, 22, 23లతో ఉండవు 24వ తారీఖు నుంచి ఉంటుంది 20, 21, 23వ తేదీలకుగాను తయారు చేయబడిన ప్రశ్నలన్నీ కూడా 6, 14, 16 తారీఖులలో తీసుకోబడతాయి. తర్వాత, Business Advisory Committee లో చేసిన దేమిటంటే, మార్చిలో 23వ తారీఖు సెలవు యివ్వదలచుకొన్నాం. మూడు నాలుగు రోజులు మెంబర్లెవరైనా యింటికి వెళ్లే వారున్నట్లయితే వారికి వీలుగా ఉండుటకుగాను ఇలా చేశారు 23వ తేదీనాడు ప్రతిపాదించవలసిన Supplementary Budgetను 26వ తేదీన

present చేసెటట్టున్నా, 27వ తేది ఉదయాన చెప్పే వచ్చును 27వ తేద మధ్యాహ్నం పెట్టుకొనేటట్టున్నా 27వ తేదీ ఉదయమున 28వ తారీఖు సమర్పించబడిన Suplementary Budget కు కోత తీర్మానాలన్నీ కూడ ఇచ్చేటట్లున్నా అనుకొన్నాము. ఇక Pay Committee's Report ను గురించి మీకు బడ్జెటుపై సాధారణ చర్చకు 5 రోజుల అవకాశమున్నది 24, 25, 26 27 28 తేదీలు మొదటి నాలుగు రోజులలో అన్ని విషయాలను చర్చించి ఆఖరు రోజున Pay Committee Report విషయమే మెంబర్లు మాట్లాడడం మంత్రిగారు జవాబు చెప్పడం జరుగుతుంది.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్ సంజీవరెడ్డి) మిగిలిన Subjects ను గురించి మాట్లాడాలంటే provision లేదు కదా ?

మిస్టర్ స్పీకర్ అదొక్కటే ఆవేళ

శ్రీ ఎన్. సంజీవరెడ్డి అడిసరే ఇంకా యువతరి వాళ్ళకెవరికైనా అంత వరకు chance వచ్చియుండదు ఆదినమే chance వస్తుందను కోండి First time he gets his chance నాకు చెరువు బాగాలేదనో నాకు కుంటబాగాలేదనో చెప్ప కూడదా?

మిస్టర్ స్పీకర్ ఆ 10 నిమిషాల్లో యేది మాట్లాడినా ఒప్పుకొందాం టయమేకదా? 10-15 నిమిషాలు వస్తుంది అందుచేత ఫరవాలేదు

శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిర్) - అధ్యక్షా? Business Advisory Committee లో ప్రత్యేకంగా Pay Committee Report పై చర్చ కొఱకే మనం reserve చేద్దామను కొన్నాము

శ్రీ ఎన్. సంజీవరెడ్డి. వారు దానిని గురించే మాట్లాడవచ్చు. నాకేమీ ఆక్షేపణలేదు. కాని ఇంకొక సంగతి గురించి మాట్లాడదానికి prohibition ఉందా అని అడుగుతున్నాను దానిని గురించి మాట్లాడటంపై నాకేమీ objection లేదు I have absolutely no objection. Suppose some body wants to speak on any other subject. మా చెరువు తెగిందనో, ఇంకేదో చెప్పాలంటే provision ఎందుకు పెట్టాలనే నేను అడుగుతున్నాను

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) అధ్యక్షా, 4 రోజులు general debate on the budjet, ఆముఖ్య తర్వాత Finance Minister గారు reply చెబుతారు. Then we will take up discussion on Pay Committee Report. ఆ సందర్భంలో చెరువుల కట్టలు తెగ్గొట్టారా. పూడ్చారా?

అన్ని సంగతులూ మాట్లాడినట్లయితే అసందర్భంగా ఉంటుంది కాబట్టి ఆ తిరిగి Pay Committee Report పై చర్చకు కేటాయించమని కోరుతున్నాను

## GOVERNMENT BILL

### *The Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1959*

*The Finance Minister (Sri K Brahmananda Reddy)* Mr Speaker, Sir, I move

'That the Andhra Pradesh General Sales Tax (Amendment) Bill, 1959 be read a first time"

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) – On a point of order, Sir. Genral గా ఒక convention ఉంది Budget presentation నాడు అంతకు ముందు మరేదీ చర్చ చేయకుండా అచ్చం Budget తీసుకొనటమే యింతవరకూ శాసనసభల్లో గాని, పార్లమెంటులో గాని జరుగుతున్నది ఈ సందర్భంలో కూడ మనం ఆ convention ను maintain చేయడం బాగుంటుందేమో బడ్జెట్టు ముందు మనం దీనిని చర్చ చేయకుండా ఆ convention ను maintain చేయడం బాగా ఉంటుంది. ఇది written గా లేకపోయినప్పటికీ సాంప్రదాయకంగా వచ్చినటువంటి పద్ధతిని maintain చెయ్యాలని అమరిని కోరుతున్నాను

శ్రీ ఎన్. సంజీవరెడ్డి – నేనొకటి suggest చేస్తున్నాను ప్రస్తుతం ఒక 10 నిమిషాలు ముందుగా adjourn చేదాం. 4'O clock కు కలుసుకొన్నప్పుడు Budget present చేస్తారు

మిస్టర్ స్పీకర్ – దీనిపై చర్చ కాగానే లంచ్‌కి తమరంతా వెళ్లవచ్చును.

*Sri N Sanjeeva Reddy* · That is all right Sir,

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి · ఇది చాల చిన్నబిల్లు, Statement of objects and reasons లో విపులంగా, ఏ ఏ clause ను ఎందుకు amend చేయదలచుకొన్నామో ఆ కారణాలన్నీ కూడ మనవిచేసి ఉన్నాము. Assessment year కు date మార్చడం వర్తకుల వారి ఇష్టప్రకారం date ను పెట్టుకొనే అవకాశం ఉంది అంటే కొంతమంది "Diwali year" అని, కొంతమంది 'Sankranti year' అని కొంత మంది ఇంకొక విధంగా పెట్టుకొంటున్నారు అందుచేత assessment కు సంబంధించినంతవరకు 31వ మార్చితో అంతమయ్యే సంవత్సరంగా ఉండాలని చెప్పాము ఇందుకుగాను ఒక సవరణను ప్రతిపాదించదలచాము. ఇంకొక సవరణ చాల ముఖ్యమైనది. ఈ merchant community కి relief యిచ్చేది కూడాను. వర్తకునిపై పన్ను వేసినపుడు అతడు

ఆ tax ను సరియైన time లో కట్టకపోతే దానిపైన పెనాల్టి వేస్తారు ఏర్పడిన తప్పులు చేసుకోవడానికి condition precedent చేసినటువంటి tax ను కట్టాలి దానిపైన వేసినటువంటి పెనాల్టీనికూడా కట్టవలసిన బాధ్యత ఉన్నది దీనిని గురించి అనేకవార్త పత్రికలు represent చేశారు ఇప్పుడు మేము ప్రతిపాదించిన సవరణవల్ల పెనాల్టీకూడా కట్టవలసిన అవసరం లేదు Tax మాత్రమే కట్టి appeal చెయ్యవచ్చు Assess చేసిన పన్నును చెల్లిస్తే చాలునసేది ఒక ముఖ్యమైన సవరణ

"Section 29 already says that an officer can seize and confiscate any goods which are under transport by a goods vehicle or a boat and *are not covered by a delivery note, a goods Vehicle Record, a Trip Sheet, or a log book, as the case may be, or by a bill of sale where one is required to be issued*" అనేదానికి ఒక way bill అనేపదం చేర్చాలి. ఈ కాగితాలలో పన్నుల ఎగవేతను అరికట్టడానికి సరియైన సమాచారం లేదని Way bill అనేది prescribe చేసి ఏపి form లో ఏపి సమాచారం కావాలో prescribe చేయడానికి అవకాశం కల్పించబడింది అంతవరకుంచి దానిలో ఏమీ లేదు ఇప్పుడు బయినాక్యులర్స్, టెలిస్కోప్స్, ఒపెరాగ్లాసెస్సు కు at a single point 7 nP tax ఉన్నది అయితే parts of such things are liable to tax at different rate దానినికూడ ఇప్పుడు 7 నయాపైసలు చేయడమవుతోంది ఇదివరకు Act లో country liquor అనేదానికి definition చేయబడలేదు ఈ Act లో దానిని d-fine చేస్తున్నారు ఈ Act లో కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి Groundnut, jute మీద first purchase మీదే ఒకే point లో tax మొదట్లోఉంది వీటిని మొదట రైతులవద్ద మధ్య దళారీలు కొంటారు ఈ మధ్యదళారీలు కొన్నప్పుడే అది first purchase అవుతుంది వీరు వేలసంఖ్యలో ఉంటారు ఇంతమందిని తనిఖీచేయడం కష్టంగా ఉంటోంది. అందుకు దానిని last purchaser క్రిందకు మారిస్తే మిల్లర్లు చాల తక్కువమంది ఉంటారు గనుక వారిమీద పన్నువేస్తే చాల సులభంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో from the first purchaser కు బదులు from the last purchaser అనే సవరణను తెచ్చాము ఇందులో ఆక్షేపణకరమైనవికాని, వివాదగ్రస్తమైనవికానీ ఏమీ లేవని మనవిచేస్తూ, దీనిని సభవారందరు ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను.

***Mr. Speaker***:—Motion moved.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా! ఈబిల్లు వివాదగ్రస్తమైనది కాదన్నమాట వాస్తవమే. ఈ సందర్భంలో కొన్ని విషయాలు మంత్రిగారి దృష్టికి తీసుకొని రాదలచాను. Aims and Objects లో groundnut & jute కు సంబంధించినంతవరకు Sales Tax Advisory Committee వారి సూచన ప్రకారమే ఈసవరణను తేవడమైనదని చెప్పారు. మిగిలిన సవరణలుకూడా వారి ఆమోద ముద్రపొందినట్లు మంత్రిగారు ఎక్కడా చెప్పలేదు. అసలు Sales Tax Advisory Committee అనేది ఒకటి ఉన్నదనికాని అది కొన్ని సూచనలు చేసిందనికాని దాని functions గురించికాని మంత్రిగారు ఏమీ తెలియచేయలేదు. ఈనాడు ప్రస్తుతం ఉన్న సవరణలు ఏమీ అభ్యంతరకరం కాకపోవచ్చు కాని ఇంకా కొన్ని ఉన్నాయి. working లో కొన్ని చిక్కులున్నాయి. బట్టల దుకాణాలకు వెళ్ళితే బనీనులను గురించి పెద్ద సమస్య ఒకటుంది. బట్టలమీద sales tax కట్టవలసిన అవసరంలేకపోయినా బనీనులమీద ప్రత్యేకంగా కట్టవలసి వస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా account maintain చేయవలసి వస్తోంది. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకొనివచ్చాను. చిన్న దుకాణదార్లవద్ద బనీన్లపై పన్ను వసూలుచేసే పద్ధతిని తీసివేస్తే బాగుంటుందని మంత్రిగారికి సూచిస్తున్నాను. వీటికికూడా విడిగావద్దే వసూలుచేస్తే దుకాణదార్లకు accounts maintain చేసే బాధ తప్పుతుంది. మూడు సంవత్సరం క్రితం మద్రాసులో sales tax ను గురించి విచారణ చెయడానికి లోకనాథం కమిటీని వేశారు. ఈకమిటీ సూచనల ప్రకారం మద్రాసులో Sales Tax Consolidation Act అనే ఒక సమగ్రమైన చట్టాన్ని చేశారు. దాని ప్రకారం compounding అనే విధానాన్ని ఆచరణలో పెట్టారు. రు 10—25 వేల turnover ఉన్నవారివద్ద మామూలుగా sales tax వసూలుచేసే బదులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు compound చేసుకొడానికి అవకాశం కలిగించారు. దీనికి ప్రొసీజర్ ఏమంటే — మేము compound చేసుకోదలచుకొన్నాము అని దరఖాస్తు పెట్టుకుంటే, విచారణచేసి, slab rates లాభకరంగా ఉంటే దాని ప్రకారము అనుమతిస్తారు. ఆ slab rates ఈవిధంగా ఉన్నాయి —

| | | |
|---|---|---|
| రు 10—15 | వేలవరకు సంవత్సరానికి | రు 120/— |
| రు 15—20 | " | రు. 180/— |
| రు 20—25 | " | రు. 240/— |

ఈపద్ధతి ప్రకారం పన్ను వసూలుచేయడం చాల తేలిక అవుతుంది. దీని వల్ల lapses లేకుండా ఉండటానికి అవకాశాలు ఉంటాయి. రు. 50 వేల turn-over వరకు ఈపద్ధతిని ప్రవేశపెట్టిన sales tax వసూలుకాకుండాపోయే ప్రమాదం తప్పుతుందని లోకనాథం కమిటీ మద్రాస్ ప్రభుత్వానికి సలహా

ఇచ్చింది దీనిని పురస్కరించుకొని హిందూపురంలో ఎ పి హోరియన్ కూడ తీర్మానం జరిగింది. స్థూలంగా నూటికి 70–80 వంతులు రు 50 వేల turnover ఉన్నవారినుంచి ఆదాయం వస్తున్నట్లు ఉదాహరణ ప్రభుత్వం తెలిపింది అటువంటి వారు నూటికి 15 మంది కంటె తక్కువగానే ఉన్నారు అదేవిధంగా రు 25 వేల turnover ఉన్నవారికి కూడా పెడితే లాభదాయకంగా ఉంటుంది దీనివల్ల వ్యాపారస్తుల గొడవ కొంత తగ్గుతుంది ప్రభుత్వానికి ఆదాయం పోకుండా ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకోవడానికి కూడ వీలుగా ఉంటుంది అందువల్ల ఈ విషయం తీవ్రంగా ఆలోచించవలసిందిగా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తున్నాను

ఈ సందర్భంలో మన Sales Tax Department ను నేను కొన్ని figures అడిగాను రు. 50 వేల turnover ఉన్నవారినుంచి ఎంత ఆదాయం ప్రభుత్వానికి వస్తోంది రు 10 వేల దగ్గరనుంచి grades వివరించే tables ఉన్నాయా అని అడిగితే ఏవీ maintain చెయ్యటంలేదని సమాధానం చెబుతున్నారు ఏ ఏ grade వారి దగ్గరనుంచి ఎంత ఆదాయం వస్తోందో తెలిసికోవలసిన అవసరం చాల ఉంది. ఇది లేనిచో మన విధానాలను మార్చుకోవడానికిగాని, సవరించుకొనడానికిగాని అవకాశం ఉండదు వీటిని తప్పకుండ సేకరించి పెట్టాలని నేను సూచన చేస్తున్నాను. ప్రభుత్వం నిర్ణయించడానికి వీలుగా, అధికారాన్ని తీసుకొనడానికైనా సరే సవరణ ప్రతిపాదనలను పరిశీలించమని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు (చీపురుపల్లి-జనరల్) Sales Tax సవరణ Bill తీసుకొని రావడానికి కొన్ని అనుకూల విషయాలు ఉన్నాయి. దీనిలో కొన్ని ముఖ్యమైన విషయాలు తీసుకొని రాకపోవడం చాల విచారకరం. మార్చి 31కి official year పెడితే బాగుంటుందని మంత్రిగారు సూచించారు కాని business లోని ప్రతి వ్యాపారస్తునకు మార్చి 31 peak period అవుతుంది అప్పటికి business close కాదు, ఫసలీ సంవత్సరం అంతము వరకు—జూన్ 30 వరకు— అయితే, అప్పటికి business close అయి, పద్దులు లెఖలు పూర్తి చేసి Officers కు ఇవ్వడానికి వీలు అవుతుంది ఆ విధంగా చేయకుండా మార్చి 31 అని (financial year) మార్పు చేయడంవల్ల ప్రయోజనం ఏమీ కనిపించదు

ఆహార ధాన్యాల ధరలు 1957 నుంచి ప్రతి సంవత్సరం పెరుగుతున్నాయి కనీసం ఆహార ధాన్యాల మీదనైన sales tax ను మినహాయించక పోవడం విచారకరం అధిక ధరలను గురించే నెల్లూరులో firing అయి ఒక మనిషి చనిపోవడం ఆరుగురికి గాయాలు తగలడం జరిగింది ఆహార ధాన్యాలపైన sales tax ను అట్లాగే ఉంచి దానికి సవరణలు తీసుకొని రావడం విచారకరం. ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకొని ఆహార ధాన్యాల మీద ఉన్న పన్నును మినహాయించాలని కోరుతున్నాను.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వారి ఆందోళన చెందుతున్నది. ఇతర రాష్ట్రాల మీద సేల్సుటాక్సును తగ్గించినట్లయితే మరి కొంత తగ్గే అవకాశం ఏర్పడుతుంది. అందుచేత దీనిపై శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. తరువాత కన్‌సైన్‌మెంటు గురించి కొన్ని మార్గాలు చెప్పారు. Way bill, delivery note గురించి మంత్రిగారు చెప్పారు. మామూలుగా సరుకు పంపించే store లో stock incharge ఒకరు ఉంటారు. ఆయన బాధ్యతగల ఉద్యోగి ఉంటాడు. ప్రతి సందర్భంలో Way bill ఈ ఆఫీసరే తయారు చేయవలసి రావడం కష్టమైన విషయం. ఈ delivery note లో సరుకు కొన్నవారి పేరు, ఎడ్రసు, stock particulars ఇచ్చినట్లయితే సరిపోతుంది. కాని ఇంకా ఇతర వివరాలు ఇవ్వవలసి వస్తే దాని ఖరీదు ఎంత మొదలైనవి ఇవ్వవలసి వచ్చిన పక్షంలో ఆ ఆఫీసులో ఉండే బాధ్యతగల వ్యక్తి ఇవ్వవలసి ఉంటుంది. అది సాధ్యపడే విషయం కాదు. కాబట్టి ఆ విధంగా కాకుండా డెలివరీ నోటు ఇస్తే సరిపోయేటట్లు చేసినట్లయితే బాగుంటుంది. ఆ విధంగా నేను అమెండ్‌మెంటు ఇచ్చాను. ఆ విధంగా వీటినన్నిటిని సవరిస్తే బాగుంటుందని, ప్రభుత్వానికి సూచిస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

*శ్రీ ప్రగడ కోటయ్య (పేరాల) — ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తున్నాను. అయితే అందులో ఉన్న ఒకటి రెండు బాధక విషయాలను వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇప్పుడు, ఇంతవరకు ఉన్న 'సంవత్సరం' చాలమందికి అనుకూలంగా ఉంటుంది. ఆంధ్రలో ఉగాదిని, సంవత్సరంగా చేసుకుని తిరిగి ఉగాది రేపనగా పాత లెక్కలు పూర్తి చేసుకుని తిరిగి ఉగాదితో ప్రారంభించడం అలవాటుగా ఉన్నది. ఇప్పుడు ఈ విధంగా ఏప్రిల్ ఒకటవ తేదీని సంవత్సరంగా పరిగణిస్తే వ్యాపారస్తులు పాతలెక్కలను, క్రొత్త లెక్కలను కూడా వెంటనే కాని submit చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుచేత ఇంతవరకు అమలులో ఉన్న పాత సంవత్సరం పద్ధతినే అమలులో ఉంచినట్లయితే బాగుంటుంది. దీనివల్ల అధికారులకు ఇబ్బంది ఉండవలసిన అవసరం లేదు. ఈ విధంగా పాత సంవత్సరాన్ని మార్చి ఏప్రిల్ ఒకటవ తేదీని పెట్టుకొన్నందువల్ల అసెస్‌మెంటు సులువుగా ఉంటుందని, సంవత్సరానికి మొత్తం ఎంత ఆదాయం రాబోతున్నదో, లెక్కలు తెలుసుకోడానికి, బడ్జెట్టు అంచనాలలో చూపించడానికి వీలుంటుందని, ప్రభుత్వం ఊహిస్తే ఊహించవచ్చును గాని, వర్తకులకు మాత్రం దీనివల్ల ఇబ్బంది కలుగుతుంది. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసినదని చెప్పవలసి వస్తుంది. ఇక రెండవది పెనాల్టీలను మినహాయిస్తున్నారు. ఈ పెనాల్టీలను మినహాయించడంలో కొన్ని సందర్భాలలో, tax కట్టి అప్పీలు చేయడం అనేది సాధ్యం అయ్యే విషయం కాదు. ఆ

విధంగా చట్టంలో మినహాయించాలని చెప్పడం నా ఉద్దేశంకాదు. ఒక సాంప్రదాయంగా కొన్ని ప్రత్యేక పరిస్థితులలో tax కట్టకుండా అప్పీలు చెయడానికి అవకాశం యివ్వాలి దానికి ఉదాహరణంగా ఒక విషయాన్ని ప్రభుత్వానికి తెలియజేయదలచాను ప్రత్తి, నూలుమీద, ఒకేచోట అమ్మకంపన్ను ఉండాలని మన ప్రభుత్వం అభిప్రాయం పడింది అలాగే వివిధరాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా మదరాసు ప్రభుత్వం కూడ అభిప్రాయపడింది కాని భారత ప్రభుత్వం, చేనేత పరిశ్రమలకు సంబంధించిన ప్రధానమైన ముడివస్తువు కాబట్టి దీనిపైన అమ్మకం పన్నును లేకుండా చేయవలసినదిగా అనేకసార్లు సిఫారసు చేసినప్పటికి, ఆ సిఫారసును మన ప్రభుత్వం, పాటించకుండా, నూలు మీద ఒక దఫాపన్ను వేస్తునే ఉన్నారు కాని దురదృష్టవశాత్తు మన రాష్ట్రంలో నూలు మిల్లులు విశేషంగా లేవు ఈ నూలు మిల్లులు అన్నీ మదరాసు రాష్ట్రంలో ఉండిపోయినవి అయినప్పటికి మన రాష్ట్రంలో 5 లక్షల చేమగ్గాలు ఉన్నాయి ప్రతి సంవత్సరం మదరాసు రాష్ట్రంనుంచి దాదాపు 10 కోట్ల రూపాయల నూలు మనం తెచ్చుకోవలసి వస్తున్నది ఈ పదికోట్ల రూపాయిలపై మదరాసు రాష్ట్రంలో ఒక point sales tax కట్టవలసి వస్తోంది ఆ నూలు మన రాష్ట్రంలోకి వచ్చినప్పుడు తిరిగి ఇంకొక point sales tax కట్టవలసి వస్తోంది దీనిపైన హైకోర్టుకు, సుప్రింకోర్టుకు వెళ్లిన తరువాత, మన ప్రభుత్వం, 'ఒకసారి మదరాసు రాష్ట్రంలో టాక్సు పడింది కాబట్టి తిరిగి పన్ను వసూలుచెయడం మంచిదికాదు' అని అన్నది ఆ విధంగా మూడు సంవత్సరాలు పన్ను వసూలుచేయడం మానివేసినది. మూడు సంవత్సరాలు అయిన తరువాత, ఆంధ్రదేశ చేనేత సహకార సంఘాన్ని, గత మూడు సంవత్సరాల లెక్కలు submit చేసి వాటిమీద అమ్మకం పన్ను కట్టమని చెప్పారు విడివిడిగా ఉన్న వ్యక్తుల విషయంలో ఏమైనదో నాకు తెలియదు ఒకసారి హైకోర్టు జడ్జిమెంటు వచ్చి, ఆ విధంగా పన్ను వసూలుచేయడం మంచిదికాదని చెప్పినప్పుడు, పన్ను వసూలుచేయడం విడుపుదలచేసి మూడు సంవత్సరాలు ఊరుకున్న తరువాత యింకేదో జడ్జిమెంటు వచ్చినదని, మూడు సంవత్సరాల లెక్కలు submit చేసి, లక్ష, లక్షన్నర, రూపాయలు పన్ను కట్టమని ఇప్పుడు అంటున్నారు అలాంటి పరిస్థితులలో ఒక్కసారిగా, లక్ష, లక్షన్నర రూపాయిలుకట్టి, అప్పీలు చేయడం సాధ్యపడుతుందా అని అడుగుతున్నాను అట్లా అని, ఈ విధంగా చట్టాన్ని సవరించాలని నేను చెప్పడంలేదు కాని ప్రత్యేక పరిస్థితులలో, అడ్మినిస్ట్రేటివ్ ఆర్డర్సు ద్వారా పన్ను కట్టకుండా అప్పీలు చేయడానికి వీలు కల్పించే అవసరం ఉన్నదని ప్రభుత్వదృష్టికి ప్రత్యేకంగా తీసుకొని వస్తున్నాను. ఈ సందర్భంలో యింకొక విషయాన్ని కూడ మనవి చేయదలచుకున్నాను. నూలుధర చాల విపరీతంగా ఉన్నది. మిల్లులలో 12 అణాలకు ఇచ్చేనూలు చేనేత పారిశ్రా

మికునకు అందేసరికి ఒక రూపాయి అవుతుంది. అమ్మకం పన్నునుంచి ఈ నూలును మినహాయించాలని, ప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీలు అనధికార సంఘాలు, తదితర సంస్థలు ఎన్నోసార్లు చెప్పడం జరిగినది. దీనిగురించి ప్రభుత్వం పునరాలోచనచేసి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంలో ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

చేతివృత్తులకు ప్రభుత్వం సహాయం చేస్తున్నామని అంటున్నారు. కాని నూనె గానుగల విషయంలో 4 సంవత్సరాలుగా అమ్మకం పన్ను మినహాయించాలని ప్రభుత్వానికి చెబుతున్నాము. ఆ గానుగలవారు ఇండ్లలో కూర్చొని నూనె ఆడుకొని అమ్ముకొంటూ ఉంటే, మిల్లర్సుతో సమానంగా వారిపై కూడ అమ్మకం పన్ను వేస్తున్నారు. కాబట్టి వారిని అమ్మకం పన్నునుండి మినహాయించుటకు ప్రభుత్వం తగు పరిశీలన చేయాలని కోరుతున్నాను. గత సమావేశములో బియ్యానికి సంబంధించి చాలవరకు export అవుతున్నది కాబట్టి ఒక నయాపైస ప్రభుత్వానికి రావడం లేదన్న కారణంచేత 4 N P లు వేస్తున్నాము. Export చేయలేదని వారు కనక ఋజువు చేసుకొన్నట్లయితే ఆ ఒక నయాపైస తిరిగి ఇచ్చివేస్తామని మన ఆర్థిక మంత్రిగారు చాల స్పష్టమైన వాగ్దానం చేశారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు కూడ చేస్తామని చెప్పారు. దానికి సంబంధించిన కొన్ని రూల్సును కూడ నిన్నా మొన్న ప్రవేశపెట్టిన విషయం తెలుసు. కాని ఈ లోపున consumer నుండి సరాసరిగా 4 నయాపైసలు వసూలుచేయడం, ఆ 4 N P లు మొత్తం turnover మీద ప్రభుత్వానికి చెల్లించడం జరుగుతున్నది. Burden of proof వర్తకునిపై ఉన్నది. ఒకవర్తకుడు అమ్మినటువంటి బియ్యం కేరళకు వెళ్ళినదో, బొంబాయికి వెళ్ళినదో, మైసూరుకు వెళ్ళినదో, లేక export అయినదో చెప్పడం కష్టం. 'నేను అమ్మినటువంటి బియ్యాన్ని తిండికోసమే వినియోగించారు.' అన్న సర్టిఫికెట్టు ఇస్తే తప్ప, లేకపోతే 4 N P లు చెల్లించవలసినదే. ఈ లోపున ఎంతమంది వర్తకుల చేతులు మారుతున్నాయన్నది కూడ ప్రధానాంశము. అలాంటి సర్టిఫికెట్టు ఇవ్వగలిగినప్పుడే 3 N P లు చెల్లించడం సాధ్యంఅవుతుంది. అసలు అటువంటి సర్టిఫికెట్టు ఇవ్వడం సాధ్యమేనా? ఏదో చిన్న factory పెట్టుకొని, అందులో బియ్యం, డీలర్సుకు అమ్మితే, ఆ డీలరు ఆ బియ్యాన్ని రాష్ట్రంలో వినియోగానికే కొన్నాడో, లేక ఇతర రాష్ట్రాలకు అమ్మడానికే కొన్నాడో లేక అతను యింకొకరికి అమ్మితే అతను ఇతర ప్రాంతాలకు export చేసినట్లయితే, ఇదంతా తెలుసుకోవడం ఎట్లా? అందుచేతనే మొత్తం turnover మీద 4 N. P లు వసూలుచేయడం జరుగుతున్నది. ఇతర ప్రాంతాలకు export కాలేదు అని proof చేసుకొంటే తిరిగి ఇస్తాము అన్న మాట ఉన్నదికాని, ఆ మాటను అమలు జరపడానికి అవకాశం

లేకుండా, 4 పైసలు వసూలు చేయడమే జరుగుతున్నది ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఆ బాధను కొంత నివారణ చేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్ రాములు (బ్రాహ్మణతర్ల) అధ్యక్షా, ప్రస్తుతమున్న ఈ సేల్సుటాక్సు అమెండుమెంటు బిల్లులో వివాదగ్రస్తమైన విషయములు లేకపోయినప్పటికీ కొన్ని సూచనలు నాకు చేయదలుస్తున్నాను ఈ బిల్లుద్వారా కొన్ని కొత్త పద్ధతులను ప్రవేశపెట్టుటకు ప్రభుత్వం సంకల్పించినది ఇప్పుడున్న చట్టం ప్రకారం మార్చి 31వ తారీకుతో అంతమయ్యే పన్నెండు నెలలయొక్క లెక్కలనుగాని లేదా వ్యాపారం ప్రారంభించిననాటినుండి పన్నెండు మాసములకు అగు లెక్కలనుగాని వర్తకుడు ఎసెసింగ్ అథారిటీకి ఇవ్వవలసి వున్నది ఈ పద్ధతిని మార్చి ముప్పదిఒకటవ మార్చితో అంతమయ్యే పన్నెండుమాసాలకు వర్తకులు లెక్కలు చెప్పవలెను అంటున్నారు దీనివల్ల ప్రత్యేకంగా ఎటువంటి లాభం చేకూరునుందో మంత్రిగారు చెప్పలేదు ఈ చట్టంలోని 29వ సెక్షనులో డెలివరీనోటు అనేది ఉన్నది ఈ డెలివరీనోటు పద్ధతి ప్రకారం వర్తకుడు తను కొన్న సరకుయొక్క వివరాలను వ్రాయవలసి ఉన్నది అయితే ఈ డెలివరీనోటు పద్ధతివల్ల రావలసియున్న పన్ను వర్తకులు కొంతవరకు ఎగవేయటానికి అవకాశమున్నదని ప్రభుత్వం భావించి వేబిల్ పద్ధతిని ప్రభుత్వం ప్రవేశపెట్ట దలచినట్లు భావిస్తున్నాను అయితే ఆ ఊహ సకారణమైనది కాదని నా అభిప్రాయం డెలివరీనోటులో వ్రాయబడిన ప్రకారం చెకింగ్ ఉద్యోగులు సరిగా చర్య తీసుకున్నట్లయితే పన్నులు ఎగవేయుటానికి అవకాశం ఏర్పడేదికాదు. డెలివరీనోటులో ఉన్న వివరాలివి —

Full name and address of the selling dealer and registration certificate, Full name and address of the buying dealer and registration certificate Description of goods. Quantity of goods Value of the good Name of the person to whom delivered Relationship of the person refferred to in item 6 Signature of the person taken delivery of the goods.

పన్నులు సరిగా వసూలుకాకపోవడంవల్ల వేబిల్లు పద్ధతిని ప్రవేశపెట్టుతున్నామని చెప్పటం పొరపాటు. ఉద్యోగులు సరిగా చెకింగ్ చేస్తున్నట్లయితే ఈ వేబిల్ అవసరం లేదు. పన్నులు విధించడానికి ప్రభుత్వం చూపుతున్నంత శ్రద్ధ పన్ను వసూలు విషయంలోకూడ చూపినట్లయితే మనకు హెచ్చు ఆదాయం వస్తుంది.

ప్రభుత్వం వర్తకులపట్ల కొంత ఉదారంగా ఉండుటకు ప్రయత్నిస్తున్నందుకు హర్షించాలి. ఎసెసింగ్ అథారిటీ విధించిన మొత్తం సరిగాలేదని అపీలు చేసు

[illegible]రావాలని ఉందని చెప్పి చెల్లించడం చేసినా నిర్బంధించే[illegible] [illegible] [illegible]

వర్తకుడు వ్యాపారం స్వకీయంగా రిజిస్టరులో నమోదు కావాలంటే కొన్ని ప్రత్యేకమైన ఎక్కౌంటు తీసుకోవాలి సెంట్రల్ ఎక్సైజు డిపార్టుమెంటువారు [illegible] శాఖకు సంబంధించిన వర్తకులు తయారుచేయవలసిన లెక్కలకు ప్రత్యేకంగా కొన్ని రిజిస్టరు ముద్రించి ఇస్తున్నారు అదేవిధంగా [illegible] [illegible] [illegible] రిజిస్టర్లు [illegible] [illegible] [illegible] [illegible] ఆ విధంగా చేయకుండా వేరే పద్ధతిని ప్రవేశ పెట్టించడంవల్ల పన్ను ఎగవేత ఉండదని భావించటం పొరపాటు ఈనాడు ప్రభుత్వం సూచించిన క్రొత్తపద్ధతి జయప్రదం అవుతుందని నాకెంతమాత్రం విశ్వాసంలేదు ఇదివరకున్న చట్టంలో సరుకు తీసుకొనిపోయే లారీల యజమానులకు డ్రైవర్లకుకూడ కొంత బాధ్యత ఉండేది వారు ట్రిప్‌షీట్, లాగ్‌బుక్ మొదలైనవి ఉద్యోగస్తులకు చూపెట్టవలసి ఉండేది అటువంటి నిబంధన ఇప్పుడు లేదు సరుకు కొన్న వర్తకునిపైనే బాధ్యత అంతా ఉన్నది. ఏ కారణంవల్లనైనా వర్తకుడు తప్పించుకున్నట్లయితే పన్ను ఎగవేతను నిరోధించడానికి ఎట్టి అవకాశంలేకుండా పోతున్నది అందువల్ల లారీ యజమానులు, డ్రైవర్లుకూడ కొంత బాధ్యత వహించేటట్లు చూడవలసి యున్నది ట్రిప్‌షీట్, లాగ్‌బుక్ మొదలైనవి వారు మెయింటెయిన్ చేసే ఏర్పాట్లు చేయాలి నా సూచనలను ప్రభుత్వం గమనించి అమలు జరుపవలెనని కోరుచున్నాను

*శ్రీ ఆర్.బి. రామకృష్ణరాజు ([illegible]పేట) అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి కొన్ని విషయాలు కొందరు చెప్పారు 31వ మార్చితో అంతమయ్యే సంవత్సరానికి వర్తకులు లెక్కలు చెప్పవలెననడంలో కొంత సౌలభ్యం ఉందని నేను భావిస్తున్నాను మన బడ్జెటుకూడా 31వ మార్చితో అంతమయ్యే సంవత్సరానికి సంబంధించినదే ప్రభుత్వశాఖవారు సరియైన అంచనాలు వేయడానికి యీ పద్ధతి బాగుంటుంది బహుశః మొట్టమొదట వ్యాపారస్థులకు కొంత ఇబ్బంది కలుగవచ్చు అయినా కొన్ని సంవత్సరాలలో వారు దీనికి అలవాటుపడతారు

మా చిత్తూరుజిల్లాకు సంబంధించినంతవరకు కొన్ని ప్రత్యేకమైన ఇబ్బందులు ఉన్నాయి హైస్పీడ్ డీసల్ ఆయిల్, లైట్ డీసల్ ఆయిల్ వంటి వాటికి మద్రాసుస్టేటులోనే కంపెనీలున్నాయి వారి డిపోలుకూడా అక్కడే ఉన్నాయి. మా జిల్లాకు కావలసిన యీ నూనెలను ప్రక్కన ఉన్న మద్రాసుస్టేటునుంచే కొనుక్కోవలసి ఉన్నది. ఇదివరకు ఆంధ్ర జిల్లాలవారు మద్రాసులోని డిపోలనుంచి ఈ నూనెలు కొనుక్కోవలసి వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుంచి ఒక్క సర్టిఫికెట్టు తీసికొనేవారు. ఆ సర్

ఫికేట్ ఆధారంగా కేంద్రప్రభుత్వంవారికి కట్టవలసిన ఒక పర్సెంట్ పన్ను మాత్రమే చెల్లించి మద్రాసు ప్రభుత్వానికి చెల్లించవలసిన అమ్మకంపన్ను చెల్లించనక్కరలేకుండా సరుకు తెచ్చుకొనేవారు ఈ ఏర్పాటు మద్రాసు ప్రభుత్వంవారు అంగీకరించక తమ రాష్ట్రంలో జరిగిన క్రయ విక్రయాలకు పన్ను చెల్లించితీరవలెనని చెప్పడంవల్ల మద్రాసు రాష్ట్రంలో ఒకపర్యాయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇంకొక పర్యాయం పన్ను కట్టవలసి వస్తున్నది హైస్పీడ్ఆయిల్ 35 నయాపైసల చొప్పున ఇతర నూనెలు 5 నయాపైసల పన్ను అదనంగా చెల్లించవలసిరావడంవల్ల ఇంజన్లతో వ్యవసాయం చేసేవారికి హెచ్చు ఖర్చు అవుతున్నది, మా చిత్తూరుజిల్లాలోని వర్తకులు ఇకముందు మద్రాసు రాష్ట్రంవారు విధిస్తున్న అమ్మకం పన్నునుకూడ చెల్లించవలెనని మద్రాసురాష్ట్రంలోని కంపెనీలవారు సర్క్యులర్లు పంపించారు వాటిని మేము కూడ చూడటం తటస్థించింది మద్రాసు, కాట్పాడి, నెల్లూరు మొదలయిన చోట్లనుంచి ఈ నూనెలు తెచ్చి అమ్మేవారు హెచ్చురేట్లు వసూలు చేయవలసి వస్తోంది బంకులు నిర్వహిస్తున్నవారికి ఎక్కువ ఇబ్బంది లేకపోయినా బావులనుంచి పంప్ సెట్స్‌తో నీరుతోడి వ్యవసాయంచేసే రైతులకు ఎంతో యిబ్బందిగా ఉన్నది నేను చెప్పిన విషయం నిజమో, కాదో కనుగొనవలెనని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను

*శ్రీ బసవ మానయ్య (ఆందోల్) అధ్యక్షా, ఈ బిల్లులో లెక్కలను చూచిన తరువాత పన్ను విధించడం లేక జుల్మానాలు విధించడం విషయంలో, ఏదైనా appeal చేసుకొనేది ఉన్నట్లయితే, మొదట ఆ డబ్బు చెల్లించి తరువాత appeal చేసుకోవాలని ఉన్నది అయితే ఎన్నో కోర్టుకు సంబంధించినటువంటి విషయాలలో appeal చేసినప్పుడు, ఆ అప్పీలుపైన నిర్ణయం చేసే వరకు ఆ డబ్బు కట్టకుండా stay orders ఇస్తూ ఉంటారు ఒక దిక్కు ప్రజలమీద రోజూ పన్నుల భారము ఎక్కువ అవుతూంటే ఒక appeal నిర్ణయం అయ్యే వరకు కూడ ప్రభుత్వమువారు సమయము ఇవ్వదలచుకోలేదు అనేది తెలిపోతున్నది వారికి కొంత సమయము ఇచ్చి, ఆ సమయములో appeal లో ఒక నిర్ణయానికి వచ్చిన తరువాత ఇదంతా మీరు చెల్లించాలి అన్నప్పుడు వారు చెల్లిస్తారు ఏదో inter-state విషయంఉన్నది. ఇక్కడ నుంచి బొంబాయికో మద్రాసుకో వెళ్ళి పోతారనే కారణంతో అప్పుడే తీసుకోవాలి అంటే, అందులో కొంత అర్థంఉండేది కాని ఇక్కడివారు, స్థానికులు అయినటువంటి వారికి ఇబ్బందులు కలిగించడం ఏ విధంగా న్యాయమో ప్రభుత్వము ఆలోచించవలసి యున్నది ఏవైనా సరుకులు ఆంధ్ర ప్రాంతము నుంచి బొంబాయి, మద్రాసు, కేరళ మొదలైనటువంటి ప్రాంతాలకు పంపించినప్పుడు నాలుగు పైసలు tax వారినుంచి తీసుకోవాలి. వేరే ప్రాంతా

...సరుకు పోయిందా లేదా inter state business జరిగిందా లేదా అనే దానికి proof చూపించడం ఆ వ్యాపారస్తుని మీదనే ఉంచబడింది అయితే, inter-state వ్యాపారం కాక ఆంధ్ర ప్రాంతంలో వ్యాపారం జరిగినప్పటికి దీని యొక్క పరిణామం ఏమైంది అంటే, అమ్మేవారంతా commission agents ఈ సరుకులు తెచ్చిన వాళ్లపై ఆ tax మూడు పైసలకు బదులు 4 పైసలు వేస్తున్నారు అంటే ఒక పైసా ఎక్కువ వసూలుచేయడం వల్ల, consumers మీద ధరలు మరి ఎక్కువైపోతున్నాయి. ప్రభుత్వం చెప్పడం మాత్రం మేము ధర ఎక్కువ చేయడం లేదని, కొనేవారి మీద ఎక్కువ వేయడం లేదని ప్రభుత్వం చెప్పడం మాత్రమే ఎగవేస్తున్నారు గనుక, ఆ ఎగవేయడం లేకుండా చేసుకోవాలని మనం అంటున్నాము ఒక వేళ proof లేక పోయినట్లయితే, నాలుగు పైసలు ఇవ్వాలి, లేకపోతే మూడు పైసలు అంటున్నారు. కాని అక్కడ జరుగుతున్నది ఏమిటంటే ఆ వ్యాపారస్తులు ఆ సరుకులను అమ్మడానికి తెచ్చినటువంటి వాళ్ల దగ్గర నాలుగు పైసలు గట్టిగా వసూలు చేస్తున్నారు

బండ్లపైన సరుకులు పోయేటప్పుడు అమ్మకొనేటటువంటివారియొక్క కొనేవాళ్ళయొక్క పేర్లు సరుకు ఎక్కడకుపోయేది, ఇంకా ఇతర విషయాలన్నీ వివరంగా తెలుగు భాషలో (మాతృ భాషలో) బిల్లులో ఉంటాయి కాని వాంట్లో information సరిగా ఉండడం లేదని దానిని మార్చాలని ప్రభుత్వము ఒక prescribed form తీసుకువచ్చి పెట్టింది కాని ఓనామాలు రానటువంటి బండ్ల వాళ్ళు ఇంగ్లీషులో ఉన్నటువంటి ఆ form లో 1 నుంచి 10,12 వరకు గల ఆ particulars ను ఏ విధంగా వ్రాయగలరో ఆలోచించ వలసిందని కోరుతున్నాను, ఆ form fill upచేయాలంటే, ఏ Intermediate చదివినవారో లేక graduates అయితే కాని దానిని fillup చేయలేరు దాని కొరకు ఆ వ్యాపారస్తులు అటువంటి చదివిన clerks ను పెట్టుకోవాలంటే, దానికయ్యే ఖర్చు క్రింద, బస్తాకి రెండు రూపాయలు ఇంకా ఎక్కువచేసి కొనే వారికి నష్టం కలిగించే పరిస్థితి వస్తుంది ఈ విధంగా ఈ form వల్ల చాల కష్ట నష్టాలు ఉన్నాయి గనుక ఇది వరకు ఉన్నటువంటి ఆ పట్టీ విధానాన్నే ఉంచితే బాగుంటుందని మనవి చేస్తున్నాను అది కనీసం వారికి మాతృభాషలోనైనా వ్రాయడానికి అవకాశం ఉండాలి ఆ prescribed form మాతృభాషలో ఉండాలి.

రెండవది, సారాయి గురించి నాటు సారాయికి ముందు రూపాయికి మూడు పైసలు ఉండేది; ఇతర సారాయికి 25 నయా పైసలు tax. కాని ఇప్పుడు ఏమి చేస్తున్నారంటే, ఏ సారాయి అయినా సరే, అది నాటు సారాయి అయినా, లేక ఇతర సారాయి అయినా, మొత్తంగా 25 నయా పైసలు వేస్తున్నారు, చెప్పడమేమో అసలు

పెంచడంలేదు tax ఎక్కువ చేయడంలేదు, ఏదో అనుమానముగా ఉన్నటువంటి ఇబ్బందులు, అధికారులు చెప్పినటువంటి వాటిని తొలగించడానికి ప్రభుత్వము ఇలా చేస్తున్నదని చెప్పడం జరుగుతుంది కాని వివరంగా లోతుగా పోయి చూస్తేనే ప్రతిరోజు ఒక అడుగు వెనుకకు వెళ్ళడం తప్ప ముందుకు రావడంలేదు ఈ రెండు సార్లు ఒక్కటే మూడు నయాపైసలు చేస్తున్నామని అనడమే కాదు, ఈ తిమ్మిలిస్ట్ చేయడం, ఆ 25 పు అప్లై ఉండడం ఇంకను సార్థాయిలో భేదము లేదని చెప్పడం, ఈ విధంగా దీనిని ఎక్కువ చేయడం జరుగుతున్నది

తరువాత కొన్ని telescope వస్తువులపై ఇంతకు ముందు wholesale అమ్మకంపైన 7 నయాపైసాలు single point sales tax ఉండేది విడివిడిగా అమ్మే వానిపైన ముందు రూపాయికి 2 నయాపైసలు వుండేది కాని ఇప్పుడేమి చేసినారంటే whole sale అమ్మకం పైన single point విధానం మీద రూపాయికి 7 నయాపైసలు చెల్లించాలి వారు తీసుకొని పోయిన తరువాత, విడివిడిగా ఒక్కొక్క వస్తువును అమ్మేటప్పుడు, రూపాయికి 7 నయాపైసాలు మళ్లీ చెల్లించాలని ఈ విధంగా multi point విధానాన్ని, double, triple, direct, indirect అని ఎన్నో విధాలుగా tax ఎక్కువైపోతు ఉన్నది ఈ విధంగా ప్రభుత్వము ఉన్న చాకచక్యాన్ని, తెలివి తేటలను, విజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు తెలియకుండా, direct, indirect అని రోజూ పన్నులు వేసే విధానం గురించి ప్రభుత్వం ఆలోచించి సాధ్యమైనంత తగ్గించవలెనని కోరుచున్నాను

*శ్రీ బి శంకరయ్య (పెద్దిరెడ్డిపాలెం-జనరల్) అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు "at the point of the last purchase in the state" అని అతిముఖ్యమైన ఒక విషయం చెప్పారు. ఇదివరలో ధాన్యంమీద purchase tax firstలో ఉండేది ఇప్పుడు చివర వేస్తున్నారు అసలు ధాన్యం మీద, బియ్యంమీద tax వేయకూడదని రాష్ట్రమంతటా ఆందోళన జేస్తున్నాము మంత్రిగారు కూడా దానిని అంగీకరించారు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ఇది ధాన్యమునకు సంబంధించినది కాదండి వేరుశనగ కాయకు juteకు సంబంధించినటువంటిది

శ్రీ బి. శంకరయ్య. అదిసరే, ఇప్పటికు మా జిల్లాలో ఈ ధాన్యపు పరిస్థితి ఎట్లా ఉన్నదనే విషయం మనవి చేస్తున్నాను, అసలు ఇదివరకు మన గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉండగా ధాన్యంమీద పన్నే వస్తు ప్రభుత్వానికి రావడంలేదు ప్రత్యేకం చెప్పినా సుఖం దక్కేందుకనే విధంగా, ధాన్యం మీద tax వేయకూడదని అన్నప్పటికినీ వేశారు మాది border district. ఇప్పుడు ఏమీ జరుగు

పేరు చెప్పి, రైతు అనే పేరుతో ధాన్యం మీద పన్ను కూడా ధాన్యాన్ని మద్రాసుకు ఎగుమతి చేస్తూ ఒక దమ్మిడీ పన్ను చెల్లించకుండా అమ్ముకొంటున్నారు. కాని నిజంగా ఎవరు పన్నులు చెల్లిస్తున్నారండి, చిన్న చిన్న రైతులు, న్యాయమైన వ్యాపారస్తులు మాత్రం చెల్లిస్తున్నారు. ధాన్యాపు మిల్లులందరు వాళ్ళవద్దనున్న ధాన్యమే కాకుండా ఇంకా ఇతర చిన్నచిన్న రైతులవద్ద కూడా ధాన్యాన్ని తీసుకొని, అంతా కూడా మొత్తంగా అక్కడి మద్రాసుకు ఎగుమతి చేసుకొంటున్నారు. అటువంటి వర్తకుల మీద ఎన్నటికి పడకుండేటట్టు పన్నులు వేయడమే కాక, అవి సక్రమంగా వసూలు చేయడం లేదు. అందువల్ల ధాన్యంమీద అసలు tax లేకుండా తీసివేయ లేదా తీసివేయండి. అది కాకుంటే, సక్రమంగా అందరివద్ద వసూలు చేయండి. అదేదీ కాకుండా, ఈ విధంగా 1, 2 ఎకరాలు ఉన్నటువంటి రైతుమీద మాత్రం పడేటట్లు, తక్కినటువంటి వాళ్ళకు ఈ purchase tax అనే పేరుతో ఇది రైతు మీద లేదనే నెపంతో అది వాళ్ళకు పడకుండా ఉండడము జరుగుతూ ఉన్నది. అదే విధంగా మిల్లర్స్ విషయంలో కూడా జరుగుతున్నది. ఈ మధ్యన "జమీను రైతు"లో ఒక విషయం వచ్చింది. ఒక మిల్లర్ బియ్యం వేస్తూఉంటే, రైతుపేరి ఆయన వేయనివ్వలేదట. అప్పుడు మన కాసు బ్రహ్మానందరెడ్డిగారికి చెప్పుకోవడం అదంతా "జమీను రైతు"లో వేశారు. ఎక్కడైతే అను మానం ఉన్నదో అక్కడ పట్టుకోడానికి వీలులేకుండా, ఇక్కడికి వచ్చి మన మంత్రులలో ఇంకొకరినో పట్టుకొని ఆ విధంగా కూడా tax నుంచి తప్పించుకోడానికి వీలు అవుతూఉన్నది. ఇది పక్షపాతానికి బాగా దారి తీస్తున్నది. తప్పితే మరేమి కాదు. అందువల్ల ధాన్యంమీద అసలు tax లేకుండా తీసివేస్తే తీసివేయండి. లేక అందరి దగ్గర సరిగా వసూలు అయ్యేటట్లు చూడండి. ఈ విధంగా border districtలో ఏ విధమైనటువంటి పన్నులు చెల్లించకుండా పెద్ద పెద్ద ధాన్యాపుమిల్లు పుట్టి 1కి 15 రూపాయలు మొదలు 20 రూపాయలవరకు చిన్నరైతు అమ్మేదాని కంటె ఎక్కువగా అమ్ముకొంటున్నారు. దీని వలన నిజాయితీగా ఉండే వ్యాపార స్తులు వ్యాపారం చేయలేకుండా మూసుకోవలసిన పరిస్థితి వస్తూ ఉంది. అందు వలన ప్రభుత్వము ఈ విషయాన్ని కూడా ఆలోచించి తగిన విధంగా చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ — ఇంక ఈ బిల్లు ముగించేందుకు ఎంతోసేపు పట్టదను కొండి. అయినా సరిగా నాలుగు గంటలకు బడ్జెట్‌ను తీసుకొందామని ఉద్దేశించి నాము కాబట్టి, ఇప్పుడు, అంటె 3–45 నిమిషాలకు దీనిని వాయిదావేసి, తరువాత మార్చిలో బడ్జెటుకు మనం పెట్టుకొన్న time అయిపోయిన తరువాత, దీనిని తీసుకొందాము. మన rules లో కూడా Budget అయిపోయిన తరువాతనే ఏదైనా business తీసుకోవాలని ఉన్నది. "On the dates allotted

under sub-rule (3) of Rule 155 for voting of Demands for grants, no other business shall be taken up until the completion of the alloted time అని ఉన్నది అందువల్ల దీనిని ఇప్పుడు వాయిదావేసి బడ్జెటు వ్యవహారమంతా అయిపోయిన తరువాత తీసుకొందాము ఇంక, ఇంకొక పావుగంట time ఉన్నది, కనుక ఇప్పుడు adjourn అయి 4 గంటలకు మళ్లీ కూర్చొందాము

The House then adjourned for recess till Four of the clock

*The House reassembled after recess at Four of the clock.*

*[Mr Speaker in the Chair]*

*Business of the House.*

మిస్టర్ స్పీకర్ . శ్రీ కృష్ణావతారంగారు కాంగ్రెసుపార్టీకి రాజీనామా యిచ్చామని, వేరే opposition లో బత్తైన రామకృష్ణారెడ్డిగారి leadership క్రింద కూర్చుంటామని వ్రాశారు బత్తైన రామకృష్ణారెడ్డిగారి నుంచి యింకా నావద్దకు ఏమీ ఉత్తరం రాలేదు. డా నాగేశ్వరరావుగారు కృష్ణావతారంగారు వేరే కూర్చుంటామని వ్రాశారు

*Presentation of Budget for the year 1959-60*

మిస్టర్ స్పీకర్ -- ఇప్పుడు గౌ. ఆర్థిక మంత్రిగారు బడ్జెటు ప్రసంగము చేయుదురు

ఆంధ్రప్రదేశ్ శాసన సభలో 1959-60 సంవత్సరపు బడ్జెటును
సమర్పిస్తూ 1959 సం ఫిబ్రవరి 20 వ తేదీన ఆర్థిక మంత్రి
కె బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రసంగం

అధ్యక్షా,

1959-60 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెటును శాసన సభకుసమర్పిస్తున్నాను.

ఆర్థిక పరిస్థితిని సమీక్షించి, 1959-60 సంవత్సరానికి నా బడ్జెటు ప్రతిపాదనలను నివేదించటానికి ముందుగా, మన రాష్ట్రంలో గడచిన కొలది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి గురించి, నాలుగు మాటలను చెప్పాలని వున్నది.

1953 అక్టోబరులో ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డప్పుడు ఆదాయం అంతంతగానే వున్నది మరి ఋణం జాస్తిగానే వుంది అయితే భవిష్యత్తు ఆశాజనకంగానూ వుంది 1956 నవంబరులో పూర్వపు హైదరాబాదు రాష్ట్రంలోని తొమ్మిది తెలంగాణా జిల్లాలు చేరి ఆంధ్ర రాష్ట్రం కాస్తా ఆంధ్రప్రదేశ్ అయింది రాష్ట్ర పునర్నిర్మాణం ఫలితంగా అనేక సమస్యలు తలెత్తినాయి పరిపాలనా వ్యవస్థను సమీకరింపటం, శాసనాలను సమన్వయం చేయటం, విధానాలను ఏకపరచటం, రెండు ప్రాంతాల్లోని పన్నుల విధానాలను సవరించటం, అన్నిటిని మించి ఉభయ ప్రాంతాలకు చెందిన సిబ్బందికి ఉద్యోగాల విషయంలో స్థిమితం కలిగేట్లు చేయడం ఇలాంటి సమస్యలే ఎన్నో ఎదుర్కొనవలసి వచ్చింది

అయితే వీటిలో చాలా వాటిని సంతృప్తికరంగా పరిష్కరించుకోగలిగామని చెప్పటానికి సంతోషిస్తున్నాను కొత్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడేముందు చేసుకొన్న అంగీకారంబట్టి నాకు పూర్వం వున్న ఆర్థిక మంత్రి ఇచ్చిన మాటబట్టి, రెండు ప్రాంతాలకు విడివిడిగా ఆదాయ వ్యయాల విషయమై అంకెలు తయారు చేయబడినాయి అయితే రెండు ప్రాంతాల ఆర్థిక విషయాలు పూర్తిగా సమన్వయము చేయబడినవి ఇందుకుగాను నిబంధనలను, విధానాలను తగు రీతిన సవరించటం కూడా జరిగింది ప్రభుత్వపు ఇతర శాఖలు కూడా ఆయా విషయాలకు సంబంధించిన శాసనాలను నిబంధనలను అంతటా ఒకే రీతిగా వుండేట్లు చేయటానికి తగు చర్యలు తీసుకుంటున్నాయి జీతాలు, వాటి ప్రమాణాలు, సెలవు, పింఛన్ వగైరా విషయాలను గురించి హైదరాబాదు రాష్ట్రపు సిబ్బందికి రక్షణ కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలన్నిటిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి, అమలుజరిపింది. అయితే సమన్వయ సమస్యల పరిష్కారానికి కాలం పట్టింది

ఇందుమూలంగా రెండవ పంచవర్ష ప్రణాళిక విషయంలో అభివృద్ధి 1956–57 లో బాగా కుంటుపడింది. 1957–58 లో కూడా కొంత వరకు పరిస్థితి అలాగె వుంది కాని ఈ ఏడాది మాత్రం పరిస్థితులు కొంత అభివృద్ధి చెందినాయి. ప్రణాళికలో పెట్టుకున్న లక్ష్యాల నన్నిటిని నెరవేర్చుకోగలుగుతామనే నమ్మకంతో ఇక మనం ముందుకు సాగిపోవచ్చును గడచిన మూడేళ్ళలో ప్రవేశపెట్టిన పన్నులు, రెండవ ఆర్థిక విచారణసంఘపు తీర్పుక్రింద కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగపు 275 (1) వ సూత్రానికనుగుణంగా కేటాయించిన సాలుసరి రూ 4 కోట్ల సహాయపు గ్రాంట్లు—వీటి ఫలితంగా రివిన్యూ తరుగు, మనను విడవకుండా వున్న తరుగు కాస్తా రద్దయిపోయిందని చెప్పవచ్చు. సుమారు మూడేళ్ల నాటికన్న ఈ నాడు రాష్ట్రపు ఆర్థిక పరిస్థితి ఎంతో పటిష్ఠంగా వుంది

అయినా ఘపర్వాంగా వుండవచ్చునని కాదు. దేశ భవిష్యత్తు మన రాష్ట్ర భవిష్యత్తు మన ఆత్మనిష్ఠత దీక్షతో చేసేకృషి, త్యాగం వీటిపైనే ఆధారపడి వున్నాయి ఎప్పటివలెనే ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంపద విస్తారం, జీవన ప్రమాణాలను పెంచటానికి, నిజమైన శ్రేయోరాజ్యాన్ని నిర్మించటానికి చేస్తున్న జాతీయకృషిలో శాయశక్తులా పాల్గొంటారని నమ్ముతున్నాను

1959-60 బడ్జెట్ ప్రతిపాదనంగురించి వివరించేముందు, గత సంవత్సరపు లెక్కల గురించి, ఈ ఏడాది సవరించిన అంచనాలగురించి సంగ్రహంగా సూచిస్తాను.

## 1957-58 నికరపు లెక్కలు

రాబడీఖర్చు 1957-58 సంవత్సరపు లెక్కలనుబట్టి రాబడి వసూళ్ళు రూ 62 33 కోట్లు అని, రాబడిఖర్చు రూ 55.11 కోట్లు అని తెలుస్తుంది అంటే ఆ సంవత్సరము సవరించిన అంచనాల్లో వూహించిన రూ 3 12 కోట్ల మిగులు బదులు నికర రాబడి మిగులు రూ 7 22 కోట్లు వున్నదన్నమాట ఈ 4 10 కోట్ల పెరుగుదలకు కారణాలు—వసూళ్ళలో రూ. 1 24 కోట్లు అధికంగా రావడం, ఖర్చులో రూ. 2 86 కోట్లు తగ్గటం.

పెట్టుబడిపద్దు క్రింద ఖర్చు సవరించిన అంచనాలోని రూ 24 75 కోట్లకు బదులు, 1957-58 లో మొత్తం పెట్టుబడిపద్దు ఖర్చు రూ 25 28 కోట్లు అయింది.

ప్రభుత్వఋణం : 1957 ఏప్రిల్ ఒకటవ తేదీనాటికి రూ 135,39 కోట్లుగా ఉన్న ప్రభుత్వఋణం 1958 మార్చి నెలాఖరుకు రూ 150 36 కోట్లు ఉన్నది. ఈ పెరుగుదలకు కారణం—ప్రణాళిక స్కీముల డబ్బుకోసం కేంద్ర ప్రభుత్వంనుంచి క్రొత్తగా సంపాదించిన ఋణాలు

డిపాజిట్లు, అడ్వాన్సులు : 1957-58 సంవత్సరానికి సంబంధించిన డిపాజిట్లు, ఇతర ఋణాలు వగైరా వ్యవహారాల నికర ఫలితం రూ 2 31 కోట్లు తరుగు ఉంది.

రొక్కపు నిల్వలు : అకౌంటెంట్ జనరల్ లెక్కల ప్రకారం, 1958 మార్చి 31వ తేదీన ప్రభుత్వానికున్న రొక్కపు నిల్వల మొత్తం రూ 3 00 కోట్లు. అయితే లండన్ వెస్ట్‌మినిస్టర్ బ్యాంకు అధీనంలో వివాదగ్రస్తంగా వున్న పూర్వపు హైదరాబాద్ రాష్ట్రపు డబ్బు లెక్కలబట్టి చేరిన రూ 1 41 కోట్ల జమఖర్చు ఈ అంకెలో జతపరచబడింది. మరి 1958 మార్చి 31వ తేదీకి ఇండియన్ రిజర్వు

... లవి తెచ్చుకున్న రూ 5 22 కోట్ల 'ఓవర్‌డ్రాఫ్ట్' ఉన్నప్పటికీ కాబట్టి ... దానికి ముగింపు లెక్కప్రకారం రూ ... కోట్ల మిగులు అన్నమాట

1958—59 సవరించిన అంచనాలు

రాబడి పద్దులు 1958-59 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రాబడి రూ 63 60 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది ఇందులో ప్రణాళిక స్కీములనిమిత్తమై కేంద్రప్రభుత్వంనుంచి రూ ... కోట్లు గ్రాంటు రూపంలో వస్తాయి మిగతా రూ ... కోట్లు రాష్ట్రపు మామూలు రాబడి సవరించిన అంచనాల ప్రకారం రాబడి పద్దులు రూ 68 23 కోట్లు ఉంటుందని తేలింది వివరాలు :—

| | |
|---|---|
| మామూలు రాబడి | రూ. 63 83 కోట్లు. |
| ప్రణాళిక స్కీములకు కేంద్రగ్రాంట్లు | రూ 4 40 కోట్లు. |
| మొత్తం | రూ 68 23 కోట్లు |

మామూలు రాబడి క్రింద రూ 9 75 కోట్ల పెరుగుదల వివిధ పద్దులక్రింద ... ఉంటుందని చెప్పవచ్చును ప్రణాళిక స్కీముల సంవత్సరంలో అనుకున్న కేంద్రగ్రాంట్లు మొత్తంలో ఒకకోటి అదనంగా లభించటానికి కారణం రూ 30 02 కోట్లనుంచి రూ 35 కోట్లకు ప్రణాళిక వ్యయపరిమితిని పెంచటం ఇందుమూలంగా రాబడిపద్దు విషయంలో పెరుగుదల కన్పించింది.

రాబడిఖర్చు 1958-59 బడ్జెట్ అంచనాల్లో మొత్తం రాబడిఖర్చు రూ 62 87 కోట్లు ఉండగలదని అంచనా వేయబడింది ఇందులో ప్రణాళిక స్కీముల క్రింద రూ 9 30 కోట్లు, మిగతా మామూలు ఖర్చుక్రింద రూ 53 57 కోట్లు, సవరించిన అంచనాల్లో ప్రణాళిక ఖర్చు రూ 9 81 కోట్లు ఉంటుందని, మిగతా మామూలు ఖర్చు రూ 54 98 కోట్లు ఉంటుందని తేలింది కాబట్టి 1958-59లో మొత్తం రాబడి ఖర్చు రూ 64 79 కోట్లు ఉంటుందన్న మాట

1958—59 సవరింపు అంచనాల బట్టి, బడ్జెట్ అంచనాల తయారీ సమయంలో అనుకున్న రూ 73 లక్షల మిగులు బదులు రాబడి మిగులు రూ, 3 44 కోట్లు అని తేలింది.

పెట్టుబడి ఖర్చు : మొత్తం పెట్టుబడి వినియోగానికై రూ 21 29 కోట్లు బడ్జెట్‌లో కేటాయించబడినాయి ఇందులో రూ. 18.21 కోట్లు ప్రణాళిక స్కీములు, మిగతా రూ 3 08 కోట్లు ప్రణాళికకు చెందని యితర ముఖ్యమైన విషయా

లు, సవరింపు అంచనాల ప్రకారం యీ మొత్తాలు వరుసగా రూ 21 91 కోట్లు, రూ 2 18 కోట్లు

ప్రభుత్వ ఋణం. ఈ ఏడాది రూ 5 49 కోట్లు ఋణం ప్రజలనుంచి సంపాదించబడింది ప్రజలు ధారాళంగా ముందుకు వచ్చారు ఇక ప్రణాళిక స్కీములు, ఇతర స్కీముల విషయంలో వచ్చే కేంద్ర గ్రాంట్లు రూ 29 09 కోట్లు వుండవచ్చును రిజర్వు బ్యాంకునుంచి తీసుకున్న అడ్వాన్సుల పెద్ద బకాయిలను, కేంద్ర ఋణాల దఫాలవారీ చెల్లింపులను తీర్చివేసినతర్వాత, 1958-59 లో ప్రభుత్వ ఋణంలో నికరపు పెరుగుదల రూ 19 21 కోట్లు వుంటుంది. ఆ విధంగా 1959 మార్చి ఆఖరుకు ప్రభుత్వపు పూచి మొత్తం రూ 169 57 కోట్లు దాకా వుంటుంది

డిపాజిట్లు, అడ్వాన్సులు 1958-59 లో డిపాజిట్లు, ఋణాలు వగైరా వ్యవహారాల ఫలితంగా రూ 3 39 కోట్లు నికరంగా రావచ్చును

రొక్కపు నిల్వలు 1958-59 సంవత్సరం రూ 4 91 కోట్ల లెక్కల నిల్వతో ముగించవచ్చు. అంటే లండన్ వెస్ట్ మినిస్టర్ బ్యాంకులో వున్న రూ 1 41 కోట్లను మినహాయిస్తే నికర రొక్కపు నిల్వ రూ 3 50 కోట్లు వుంటుంది

## 1959-60 బడ్జెట్ అంచనాలు

ఇక 1959-60 సంవత్సరపు బడ్జెట్ అంచనాల గురించి ప్రస్తావిస్తాను

రాబడి వసూళ్లు 1959-60 అంచనాల్లో మొత్తం రాబడి క్రింద రూ 71 29 కోట్లు జమ చూపించబడినాయి ఇందులో రూ 66.29 కోట్లు ఇప్పటి పన్నులు వగైరాల ద్వారానూ రూ 5 కోట్లు ప్రణాళిక స్కీములకని కేంద్రం యిచ్చే గ్రాంట్ల ద్వారానూ లభిస్తాయి. యిప్పటి పన్నుల వగైరాల ద్వారా వచ్చే రాబడి సవరింపు అంచనాలోని రూ 63.83 కోట్లకు పైగా రూ 2 46 కోట్లు వుంటుంది ఈ పెరుగుదల యీ పద్దులక్రింద కనబడుతుంది—రాబడిపన్నులో ప్రభుత్వ వాటా (రూ 23 లక్షలు), భూమి శిస్తు (రూ 86 లక్షలు), రిజిస్ట్రేషన్ (రూ 16 లక్షలు) నీటి పారుదల (రూ 24 లక్షలు), కరువు భత్యపు ఖర్చు విషయంలో లభించే కేంద్ర సహాయం (రూ 54 లక్షలు), మిగతా పద్దులు (రూ 43 లక్షలు)

రాబడి ఖర్చు · 1959-60 బడ్జెట్‌లో మొత్తం ఖర్చుకు రాబడి పద్దు క్రింద రూ. 71.66 కోట్లు కేటాయించబడినాయి—సవరింపు అంచనాల ప్రకారం తేలిన రూ 81 70 కోట్లకు బదులు

వివరాలు —

| | | | |
|---|---|---|---|
| 1 | ప్రణాళిక ఖర్చు | రూ | 13 75 కోట్లు |
| 2 | మామూలు పద్దుల కింద ఖర్చు | రూ | 57 50 ,, |
| 3 | రెండవ భాగపు స్కీములు (ప్రణాళికలో లేనివి) | రూ | 0 41 ,, |
| | మొత్తం | రూ | 71 66 ,, |

సవరింపు అంచనాల రూ 9 81 కోట్ల నుంచి ప్రణాళిక ఖర్చు వచ్చే ఏడాదికి రూ 13 75 కోట్లకు పెరిగింది ఎందుకంటే మరి 1958-59 లోని రూ 35 కోట్లు బదులు 1959-60 లో మొత్తం ప్రణాళిక వినియోగం రూ 42.03 కోట్లకు పెంచబడింది

మామూలు పద్దుల క్రింద ఖర్చుకు చేసిన కేటాయింపులో 1958-59 సవరింపు అంచనాలకదనంగా రూ 2 52 కోట్లు పెరుగుదల కనబడుతుంది. దీనికి చాలావరకు కారణం—జీతాల సంఘపు సిఫార్సుల బట్టి జీతాల ప్రమాణాల్లో చేసిన సవరణే జీతాల సంఘపు సిఫార్సుల ననుసరించి వచ్చే సంవత్సరమునకు (1959-60) మూడు కోట్ల రూపాయలు కేటాయించబడినవి

రెండవ భాగపు స్కీముల వివరాలు ఆర్థిక కార్యదర్శి సమర్పించిన వివరణ పత్రంలో పేర్కొనబడినవి

రాబడి తరుగు 1959-60 బడ్జెట్ అంచనాలబట్టి రాబడి తరుగు రూ 37 లక్షలు ఉండవచ్చును

పెట్టుబడి వినియోగం 1959-60 లో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి వగైరా లకుగాను పెట్టిబడి ఖర్చు క్రింద రూ. 28 30 కోట్లు కేటాయింపబడినాయి—ప్రణాళిక స్కీములకు రూ 24 91 కోట్లు, ప్రణాళికకు చెందని ఇతర ముఖ్య విషయాలకు రూ 3 39 కోట్లు మామూలుగానే నీటిపారుదలకు విద్యుచ్ఛక్తికి బడ్జెట్ లో పెద్ద భాగం కేటాయించబడింది. ఈ పద్దుల క్రింద మొత్తం కేటాయింపు 1958-59 లోని రూ. 18 35 కోట్ల నుంచి వచ్చే ఏడాదిలో రూ. 19.30 కోట్లకు పెరిగింది పెట్టుబడి వినియోగం క్రిందకు వచ్చే ముఖ్య విషయాలు.—

| | | రూ లక్షలు |
|---|---|---|
| 1. | నాగార్జునసాగర్ నీటి పారుదల ప్రాజెక్టు | 700 00 |
| 2 | రాజోలిబండ మళ్లింపు స్కీము | 93 00 |
| 3 | తుంగభద్ర ఎగువ కాల్వ | 56 27 |
| 4 | తుంగభద్ర దిగువ కాల్వ | 18 25 |
| 5 | కర్నూలు కడప కాల్వ అభివృద్ధి | 100.00 |

| | | | |
|---|---|---|---|
| 6 | ఇతర నీటి పారుదల స్కీములు | ... | 480.29 |
| 7. | మచ్‌ఖండ్ విద్యుచ్ఛక్తి స్కీము | .. | 207 41 |
| 8 | తుంగభద్ర విద్యుచ్ఛక్తి స్కీములు | ... | 98 08 |
| 9 | తెలంగాణా విద్యుచ్ఛక్తి స్కీములు | | 176 13 |
| 10 | రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ | | 25 00 |
| 11 | రోడ్డు రవాణా సంస్థ పెట్టుబడికి ఇచ్చేది | .. | 29 83 |
| 12. | సివిల్ నిర్మాణాలు | . | 418 91 |
| 13 | ప్రజారోగ్యపు అభివృద్ధి | ... | 94 09 |
| 14. | భూస్వాములకిచ్చే నష్టపరిహారం | .. | 99 27 |
| 15. | వ్యవసాయం, పరిశ్రమలు వగైరాల ఇతర అభివృద్ధి స్కీములు | ... | 225.98 |

ఋణాలు, అడ్వాన్సులు 1959–60లో కేటాయింపులు చేయబడిన ముఖ్యమైన ఋణాల అడ్వాన్సుల వివరాలు —

| | | రూ. లక్షలు |
|---|---|---|
| (1) | మంచి నీటి సప్లయి, మురుగు పారుదల, రోడ్లు వగైరా పనులకై పురపాలక సంస్థలకిచ్చే ఋణాలు | 136.20 |
| (2) | వ్యవసాయ దార్లకు అడ్వాన్సులు— | |
| | (అ) అమ్మోనియం సల్ఫేట్ కోసం ఇచ్చే తక్కువ గడువు ఋణాలు | 160 00 |
| | (ఆ) విత్తనాలనధికం చేయడం, పంపకం స్కీములు ... | 23.50 |
| | (ఇ) ఇతర తక్కావీ అడ్వాన్సులు | 145 65 |
| | (ఈ) వ్యవసాయ ఋణాల చట్టం క్రింద ఋణాలు . | 50.00 |
| (3) | చిన్న పరిశ్రమలకు, కుటీర పరిశ్రమలకు అడ్వాన్సులు— | 71.00 |
| (4) | కమ్యూనిటీ ప్రాజెక్టులు, జాతీయ విస్తరణ సేవా స్కీముల క్రింద ఋణాలు ... | 111.72 |
| (5) | పారిశ్రామిక గృహ నిర్మాణ స్కీములకు, తక్కువ ఆదాయపు వర్గాల గృహ నిర్మాణ స్కీములకు ఋణాలు .. | 46.13 |
| (6) | సహకార భూమి తనఖా బ్యాంకులకు తక్కువ గడువు ఋణాలు . | 42.00 |
| (7) | సహకార విక్రయాభివృద్ధి పథకం క్రింద సహకార సంఘాలకు ఋణాలు .... | 57.41 |

ప్రభుత్వం [illegible] 1958-59 బడ్జెట్ అంచనాల్లో కేంద్రప్రభుత్వ [illegible] సహాయం క్రింద రూ 24.19 కోట్లు జమ కానున్నాయి అలాగే [illegible] ద్వారా వచ్చే ఏడాది బహిరంగ మార్కెట్టు ఋణం ద్వారా మరొక రూ 10.00 కోట్లు మొత్తం కూడా జమ [illegible]

[illegible] వైద్య, [illegible] రూ 1.1 [illegible] కోట్లు [illegible]

రూ కోట్లు

1. వ్యవసాయానికి ఎరువుల కొనుగోలుకు ఇవ్వబడిన [illegible] ఋణాలు 2 50

2. ఋణాల అసలును సహా వాయిదాలవారీగా చెల్లించవలసిన వానికి 8 96

3. హైదరాబాదు ప్రభుత్వ ఋణాల చెల్లింపుతో [illegible] వాటా 0 45

ప్రణాళికపై మొత్తం వినియోగం

ఆ ద్వితీయ ప్రణాళిక క్రింద [illegible] ప్రణాళికపై మొత్తం రూ 175.74 కోట్లు ఖర్చుఅవుతుంది కాగా 1956-57 లో రూ 24.31 కోట్లు, 1957-58 లో రూ 31.16 కోట్లు నికరఖర్చు జరిగింది. గతంలో చేసిన పనిని బట్టి ప్రణాళిక సమితి 1958-59 లో రూ 30.02 కోట్ల ప్రణాళికకు ఒప్పుకున్నది తర్వాత రూ. 31.16 కోట్లకు ప్రణాళిక పెంచబడింది అంటే ప్రణాళిక గడువులోని కొరవలా రెండు సంవత్సరాల్లోనూ, అనగా 1959-60, 1960-61 సంవత్సరాలలో రూ 89.11 కోట్లు ఖర్చు పెట్టవలసి వస్తుంది. తత్ఫలితంగా 1958-59 సంవత్సరపు వ్యయపరిమాణాన్ని రూ 35 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ అదనపు ఖర్చుకు నిలవలను ముట్టుకోకుండా మామూలు వనరులపైనే ఆధారపడగలమని ఆశిస్తున్నాం 1958-59 వార్షిక ప్రణాళికలో నిర్దేశించిన కేటాయింపులకు అదనంగా 20 శాతం వరకు ఖర్చు పెట్టటానికి అన్ని అభివృద్ధి శాఖలకు అధికారం ఇవ్వబడింది, విద్యుచ్ఛక్తి శాఖకు మాత్రం బడ్జెటు కేటాయింపును మించి 25 శాతం వరకూ ఖర్చు చేయుటానికి అనుమతి ఇవ్వబడింది నాగార్జునసాగరు ప్రాజెక్టు కేటాయింపు రూ 7 కోట్ల నుంచి రూ. 8.50 కోట్లవరకు పెంచబడింది. ఈ అధికధనం రాష్ట్ర స్వంత వనరులద్వారా సమకూర్చబడింది.

1959-60 సంవత్సరానికి రూ [illegible] కోట్ల వార్షిక ప్రణాళికకు ప్రణాళికా సమితి ఒప్పుకున్నది. అంటే ప్రణాళిక చివర సంవత్సరంలో ఖర్చు చేయవలసిన

మొత్తం రూ 47 61 కోట్లు ఉంటుంది ఇంత మొత్తాన్ని చివరి సంవత్సరంలో ఖర్చు పెట్టటం కష్టము కావచ్చునని వుద్దేశంతో, 1959_60 కేటాయింపును రూ 42 03 కోట్లకు పెంచడానికి ప్రభుత్వం నిశ్చయించింది

| వివరాలు | రూ కోట్లు |
|---|---|
| (1) వ్యవసాయ కార్యక్రమాలు ... | 8 89 |
| (2) సమాజవికాసం ... | 3.60 |
| (3) పెద్ద పారుదల ... .. | 12 08 |
| (4) విద్యుచ్ఛక్తి ... ... | 4 98 |
| (5) పరిశ్రమలు . | 2.95 |
| (6) రవాణా .. ... | 2 11 |
| (7) విద్య . ... . . | 3 25 |
| (8) ఆరోగ్యం ... ... | 2 77 |
| (9) గృహవసతి . . | 1 12 |
| (10) సాంఘిక సంక్షేమం . . | 1 63 |
| (11) అమాంబాపతు ... ... | 0 65 |
| | 42 03 |

1959_60 లో చేసిన కేటాయింపులతో సహా అన్ని ప్రణాళిక స్కీముల పూర్తి జాబితా బడ్జెట్‌తోపాటు అందజేసిన విడి సంపుటిలో చేర్చబడింది

ప్రణాళికకు ఆర్థిక వసతులు

రెండవ పంచవర్ష ప్రణాళికకని మొదట్లో ఆర్థిక వసతుల అంచనాలను వేసుకొన్నప్పుడు క్రిందివిధంగా ప్రభుత్వం రూ 51 10 కోట్లను ఏర్పాటు చేసుకోగలుగుతుందని అనుకోవటం జరిగింది :—

| | |
|---|---|
| ఆంధ్ర | రూ 41 30 |
| తెలంగాణ | ,, 9.80 |
| మొత్తం | ,, 51-10 |

ప్రణాళిక ఆర్థిక వసతులకు కావలసిన కొరవలా మొత్తం కేంద్ర ప్రభుత్వపు గ్రాంట్లు, ఋణాలద్వారా సమకూరుతుందని భావించటం జరిగింది. మొదటి రెండేళ్లలో నికరంగా జరిగినవని, ఈ ఏడాది సవరింపు అంచనాలు, వచ్చే రెండేళ్ల అంచనాలు, వీటి దృష్ట్యా పరిస్థితిని ఇటీవల సమీక్షించటం జరిగింది రెండవ ప్రణాళిక

ఆర్థిక సహాయం విషయంలో ప్రైవేటు వాటా రూ 18 50 కోట్లు ఉండవచ్చునని ఇప్పుడు భావిస్తున్నాం

వివరాలు —

| పద్దు | మొదటి అంచనా | ఇప్పటి అంచనా |
|---|---|---|
| (1) | (2) | (3) |
| | రూ కోట్లు | రూ కోట్లు |
| (1) రాబడినుంచి సమకూర్చేది | . 17.00 | 35 00 |
| (2) ప్రజలనుంచి ఋణాలు | . 26 70 | 25 82 |
| (3) పొదుపు ఉద్యమంలో వాటా | 5 00 | 12 50 |
| (4) అమాందాపతు పెట్టుబడి వసూళ్లు | 2 40 | — 4 82 |
| పెట్టుబడి పద్దుక్రింది మొత్తం | 34 10 | 33 50 |
| మొత్తం వనరులు | 51 10 | 68 50 |

పన్నులు, అప్పు తెచ్చుకోవడము వీటి విషయంలో మన కృషి మొత్తం మీద పూర్తిగా తృప్తికరంగానే వుంది. పాత తరుగులను విశ్లేషం చేసుకోగలిగాం. అంతేకాదు, రూ 35 కోట్ల ప్రణాళికకు కావలసిన డబ్బును రాష్ట్ర స్వంత వనరుల నుంచే సమకూర్చుకోగలిగే సుస్థితిలో వున్నాము. 1958–59 కి మొదట్లో ప్రణాళికకు రూ 30 02 కోట్లే చాలునని అనుకున్నాం అది మరి రూ 35 కోట్లకు పెరిగింది.

వార్షిక ప్రణాళికల విషయంలో గడచిన మూడేళ్ల కాలంలో ప్రతి సంవత్సరమూ రాష్ట్రపు వాటా పెరుగుతూ వున్నప్పటికి, రాష్ట్ర ప్రణాళికకు ఋణాలు, గ్రాంట్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సహాయం మాత్రం ఒకే స్థాయిలో, ఏడాదికి సుమారు రూ 19 నుంచి రూ 20 కోట్ల దాకా మాత్రమే పరిమితమై వుంటోంది. ఇప్పటి అంచనాల ప్రకారం 1959–60 లో ప్రణాళిక ఖర్చుకు రూ. 15 92 కోట్లను సమకూర్చగలం అని అనుకుంటున్నాం కేంద్ర ప్రభుత్వం వాటా రూ 19 కోట్లు ఉంటుంది దీనికి 1-4-59 న వుండే రూ. 3.50 కోట్ల రొక్కపు నిల్వను జత చేర్చాలి. కాబట్టి వచ్చే ఏడాది ప్రణాళికకు మొత్తం వనరులు రూ. 38 42 కోట్ల వరకు వుండగలవు. మరి 1959–60 కి బడ్జెట్‌లో ప్రణాళిక ఖర్చుకు రూ. 42.03 కోట్లు కేటాయించబడినాయి. అంటే, వచ్చే

సంవత్సరం జరిగే ప్రణాళిక ఖర్చుకు కావలసిన నిధుల్లో మొత్తం మీద రూ. 3.61 కోట్ల తరుగువుంది. ఇందులో కొంత భాగాన్ని ప్రతిపాదించబడిన సరుకులమీద వేసే పన్నుల రేటు [illegible] చేయాలనుకుంటున్న మార్పుల ద్వారా వచ్చే ఆదాయం ద్వారా సర్దుకోవచ్చు. దీనికి సంబంధించిన బిల్లు ఒకటి శాసన సభ పరిశీలనలో వున్నది. ఇందువలన వచ్చే ఏడాది రూ. 75 లక్షలు రావచ్చును. ఇక మిగతా కొరతలను ఇతర విధానాల ద్వారా పూడ్చుకోవాలి.

## లావాదేవీలు ('వేస్ అండ్ మీన్స్')

1958-59 సంవత్సరం లండన్ వెస్ట్ మినిస్టర్ బ్యాంకులోని రూ. 1.41 కోట్లతో సహా రూ. 3.00 కోట్ల లెక్కల నిల్వతో ఆరంభమైంది. రిజర్వు బ్యాంకు ఇచ్చిన రూ. 5.22 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఒకటి 1-4-1958కి ఉన్నది. కాబట్టి 1958-59 సంవత్సరానికి ప్రారంభంలో నికరపు రొక్కపు నిల్వ రూ. 3.63 కోట్ల తరుగులో ఉన్నది. 1958-59 సవరింపు అంచనాల బట్టి రాబడి మిగులు రూ. 3.44 కోట్లు, పెట్టుబడి పద్దులో తరుగు రూ. 1.53 కోట్లు అని తెలుస్తోంది. అంటే మొత్తము మిగులు రూ. 1.91 కోట్లు. ప్రారంభపు నిలవతో దీనిని జతపరిస్తే వెస్ట్ మినిస్టర్ బ్యాంకులో ఉన్న డబ్బుతో సహా రూ. 4.91 కోట్ల లెక్కల నిలవలతో సంవత్సరం ముగుస్తుంది. రొక్కపు నిలవ విషయంలో అభివృద్ధికి కొంతవరకు కారణం 1958-59లో వచ్చిన రూ. 3.44 కోట్ల రాబడి మిగులు. మరొక కారణం కేంద్ర సహాయపు పంపక విధానంలో చేసిన మార్పులు. కేంద్ర ప్రభుత్వ ఋణాలు గ్రాంట్లు పూర్వంలో ఆయా స్కీములపై జరిగిన నికర ఖర్చు అభివృద్ధికి సంబంధించి బకాయీల పద్ధతిన చెల్లింపు అయ్యేవి. ఇందు మూలంగా సంవత్సరపు చివరి నెలల్లో జరిగిన ఖర్చు ఆధారంగా కొన్ని మొత్తాలు వచ్చే సంవత్సరంలో సర్దుబాట్లు చేసుకోటానికి వదలి వేయబడినాయి. ఈ ఏడాది నుంచి ఆ విధానాన్ని మార్పు చేయటం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరంలో త్రైమాసికపు దఫాలు మూడుసార్లు ముందుగానే ఇచ్చింది. మొదటి మూడు త్రైమాసికపు లెక్కలబట్టి, చివరి మూడు మాసాలకు ఊహించిన ఖర్చుబట్టి చివరి త్రైమాసికపు దఫాను సంవత్సరాంతానికి ఇస్తానని కూడా కేంద్ర ప్రభుత్వం మాట యిచ్చింది. అవసరమైన లెక్కలను, అంచనాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదించటం జరిగింది. చివరి మూడు నెలలకు రావలసిన కేంద్ర ప్రభుత్వ గ్రాంట్లు, ఋణాల కొరకు మొత్తం ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు లభించగలదని ఆశిస్తున్నాం. 1958-59 లో 1957-58 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ఋణాలు, గ్రాంట్లలో కొంత భాగాన్ని పొంద[illegible] ఈ ఏడాది కేంద్ర సహాయపు పూర్తి మొత్తాన్ని పొందగలమని కూడా అనుకుంటున్నాము.

దిగువ పేర్కొన్న వ్యవహారాల ఫలితంగా రూ 2 19 కోట్లు తరుగు లెక్కల నిల్వతో 1959-60 సంవత్సరం ముగియ వచ్చును

| | | |
|---|---|---|
| | | రూ కోట్లు |
| (అ) | 1-4-1959న ప్రారంభపు నిల్వ .. | 4 91 |
| (ఆ) | రాబడి వసూళ్లు .. | 71 29 |
| (ఇ) | రాబడి ఖర్చు | 71 66 |
| (ఈ) | రాబడి పద్దు తరుగు (ఆ–ఇ) .. | (–)0 37 |
| (ఉ) | బహిరంగ మార్కెట్టు ఋణం | 6 00 |
| (ఊ) | ఇతర ఋణాలు | 24 19 |
| (ఋ) | డిపాజిట్టులు వగైరాల ద్వారా నికరవసూళ్ళు .. | 5 48 |
| (ౠ) | పెట్టుబడి పద్దు మొత్తం వసూళ్ళు (ఉ + ఊ + ఋ) .. | 35 67 |
| (ఎ) | పెట్టుబడి ఖర్చు .. | 28 30 |
| (ఏ) | ఋణాల చెల్లింపు | 11 91 |
| (ఐ) | ఋణాలు, అడ్వాన్సులు | 2 19 |
| (ఒ) | పెట్టుబడి పద్దు గురించిన మొత్తం చెల్లింపులు (ఎ + ఏ + ఐ) | 42 40 |
| (ఓ) | పెట్టుబడి పద్దు తరుగు (ౠ–ఒ) | (–)6 73 |
| (ఔ) | మొత్తం తరుగు (ఈ + ఓ) | (–)7 10 |
| (అం) | 31-3-1960న ముగింపు నిల్వ (అ–ఔ) | (–)2 19 |

లండన్ వెస్ట్ మినిస్టర్ బ్యాంకుకు చెందిన రూ 1 41 కోట్లు వెంటనే ఉపయోగానికిరావు ఈ మొత్తాన్ని రూ 4 91 కోట్ల ప్రారంభపు నిల్వ నుంచి మినహాయిస్తే 1960 మార్చి ఆఖరుకు నికరంగా ముగింపు నిల్వ రూ 3 50 కోట్ల తరుగుతో ఉంటుంది.

పరి ఈతరుగును 1959–60 సంవత్సరములోనే నిశ్శేషం చేసుకోవాలి ఎందుకంటే వచ్చే ఏడాదికి ఈ తరుగును జరగేస్తే, ప్రణాళిక చివరి సంవత్సరంలో ప్రణాళిక కొరవిలా ఖర్చుకు కావలసిన వసతులను తగ్గించుకోవలసిన దుష్ఫలితం దాపరిస్తుంది. ఇది అంతగా వాంఛించ తగిందికాదు

## సమాజ వికాసం

1952–53 నుంచి రాష్ట్రంలో అమలు జరుగుతున్న సమాజవికాస కార్యక్రమం మెహతా బృందం సిఫార్సుల ఫలితంగా 1958–59 లో మార్పు చెందింది. జాతీయ విస్తరణసేవ, సమాజ వికాసం, తీవ్రాభివృద్ధికి అనంతర దశ వీటి స్థానే ఈ మండలాలకు రెండు దశలు మాత్రమే వుంటాయి–ఒకటవదశ, రెండవదశ, ఒక్కొక్క–దశ

అయిదేళ్లపాటు వుంటుంది. ఒకటవ దశ మండలాలకు కేటాయింపు రూ. 12 లక్షలు. రెండవ దశ మీద మాత్రం తక్కువ వుంటుంది. మండలాలు ఒకటవ దశలో ప్రవేశించే ముందు విస్తరణపూర్వ కార్యక్రమమనేది ఒక ఏడాదిపాటు వుంటుంది. ఇంటెన్సివ్ సమాజ వికాస మండలాలు ఇలాగే వుంటాయి—వాటి మూడేళ్ల కాల పరిమితి గడువు పూర్తి అయేదాకా. ఈ సవరించిన విధానం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 245 మండలాలు ఉంటాయి—విస్తరణకు పూర్వపువి 2, ఇంటెన్సివ్ సమాజ వికాసపువి [illegible], ఒకటవ దశవి 130, రెండవ దశవి 35, కొండజాతుల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బహుళార్థ సాధక ప్రాజెక్టులు 1. ఈ మండలాలు రాష్ట్రపు మొత్తం విస్తీర్ణంలో సుమారు సగంమేర వున్నాయి. గ్రామాల్లో 59 శాతం, గ్రామీణ జనాభాలో సుమారు 68 శాతానికి ఈ మండలాలు వర్తిస్తాయి. 1963 ఆఖరుకు రాష్ట్రంలో మొత్తం 415 మండలాలు ఉంటాయి. ప్రణాళిక తయారీకి, అభివృద్ధికి అవి ప్రాతిపదికగా వుంటాయి. వచ్చే 1959-60 సంవత్సరంలో విస్తరణపూర్వపు మండలాలను మరొక 36 ప్రారంభించాలని వుంది. ఇలాంటి ఇప్పటి 26 మండలాలను ఒకటవ దశ మండలాలుగానూ, 21 సమాజ వికాస మండలాలను, 31 రెండవ దశ మండలాలుగానూ మార్చాలని వున్నది.

ప్రజాస్వామ్యపు వికేంద్రీకరణ గురించి మెహతా బృందం చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. దానికి తగిన శాసనం తయారయ్యేలోపు అడ్-హాక్ పద్ధతి మీద జిల్లాకొకటి చొప్పున 20 పంచాయత్ సమితులు 1-7-1958న ఏర్పాటు చేయబడినాయి. రాష్ట్రమంతటా పంచాయతీ సమితులను, జిల్లాపరిషత్తులను ఏర్పాటు చేయడానికిగాను ఒక బిల్లు శాసన సభలో ప్రవేశపెట్టడం జరిగింది. దానిని సంయుక్త సెలెక్టు సంఘం పరిశీలిస్తోంది. ఈ సంఘం పరిశీలనలోంచి బైటపడ్డాక ఈ బిల్లు పరిపాలనా వ్యవస్థను ప్రజాస్వామికం చేయటంలో ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించగలదు. స్థానిక సంస్థలు బాధ్యత కానే పనులన్నిటి వల్లా సమష్టి నిర్మాణానికి దోహదపడుతుంది.

స్థానిక అభివృద్ధి పనుల కార్యక్రమం రూ. 35 లక్షల కేంద్ర సహాయంతో 1958-59లో కూడా కొనసాగించబడింది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి కష్టాలు తీరటానికే ఈ పనులు పరిమితమై వుండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది.

"ప్రతి కుటుంబానికి ఒక ప్రణాళిక" అనే స్కీము జిల్లాకు ఒక గ్రామంలో అమలు జరుపబడుతుంది. సుశిక్షితుడైన గ్రామ సేవకుడొకని పూర్తి అజమాయిషీలో వుంటుంది ఈ గ్రామం. ప్రతి కుటుంబాన్నీ స్వయంగా కలుసుకొని, ఒక వాస్తవ ప్రణాళికను తయారుచేస్తాడు. ఈ మధ్య స్కీమువల్ల పొందిన అనుభవం

ఎక్కువ సర్వేల విధానాలను రూపొందించి ... విస్తారంగా ఉపయోగించడానికి వీలవుతుంది.

## రోడ్డు రవాణా సంస్థ

1958 జనవరి 11వ తేదీన స్వతంత్ర సంస్థగా ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ చేసే పనిని తన చేతుల్లోకి తీసుకొన్నది. ఆ శాఖ ఆస్తులను, అప్పులను ఆ సంస్థ స్వాధీనం చేసుకొని పుస్తకపు విలువ ... బాధ్యతలను ... 1958 జనవరి 11వ తేదీన ... మూలధనం రూ 1.99 కోట్లు అని నిర్ధారించడం జరిగింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ సంస్థ పెట్టుబడి ధనానికి రూ 49 లక్షలు చేర్చింది. ఇంతేకాక వచ్చే ఏడాది బడ్జెట్‌లో రూ 29.83 లక్షల మొత్తం కేటాయించబడింది. ఈ సంస్థ పెట్టుబడి ధనంలో నాల్గవ వంతు డబ్బును సమకూర్చటానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకున్నది కూడా. ఈ ఏడాది పెట్టుబడిలో తమ వాటా క్రింద కేంద్ర ప్రభుత్వం రూ 6 లక్షలను మంజూరు చేసింది. ... వచ్చే ఏడాది ఇంకా సమకూర్చనున్నది.

ఆ సంస్థ ... నుంచి 549 బస్సులను ఈ సంస్థ నడుపుతుంది. అప్పుడే 100 కొత్త బస్సులను కొన్నది. మరొక 100 కొత్త బస్సులకు పెట్టిన ఆర్డర్లు అమలు జరుగుతున్నాయి.

... రోడ్డు రవాణాను జాతీయం చేయాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఈ సంస్థ 1958 ఏప్రిల్ 1వ తేదీ నుంచి కృష్ణా జిల్లాలో కొన్ని మార్గాలను తీసుకొన్నది. ఈ మార్గాల్లో తృప్తికరమైన విధంగా రవాణా సౌకర్యాలను కలిగిస్తోంది. విజయవాడ, హైదరాబాదు సికింద్రాబాదుల్లో ఇప్పుడు నిర్మిస్తున్న బస్సు డిపోలను పూర్తి చేయటానికి, అదనంగా ఏలూరు గుంటూరుల్లో డిపోలు నిర్మించటానికి, రూ 1 కోటి ఖర్చుతో 200 అదనపు బస్సులను 1959-60లో కొనటానికి సంస్థ ఉద్దేశించింది.

1959-60కి ఈ సంస్థ వేసుకొన్న బడ్జెట్ ప్రకారం అదనంగా 124 లక్షల మైళ్ళ మేరకు బస్సులు నడుస్తాయి. ఇందువల్లనంగా 1958-59లో రూ. 2.60 కోట్లుగా వున్న మొత్తం ఆదాయం 1959-60లో రూ 4.11 కోట్లు వుంటుంది. నిర్వహణ ఖర్చులు, వడ్డీ పోగా నికరంగా మిగిలేది ఈ ఏడాదిలో వచ్చిన రూ 22 లక్షల నుంచి వచ్చే ఏడాది రూ 47 లక్షలకు పెరుగుతుంది.

## రాష్ట్ర ఆర్థిక సంస్థ ('స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్')

పూర్వపు ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రాల ఆర్థిక సంస్థలను విలీనం చేయుటం మూలంగా 1956 నవంబరు 1వ తేదీన ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థకు ఆమోదించబడిన పెట్టుబడి ధనం రూ. 4 కోట్లు ఉన్నది.

పెయిడ్ అప్ కాపిటల్ రూ 1 50 కోట్లు

వివరాలు

| | | రూ లక్షలు |
|---|---|---|
| 1 | రాష్ట్ర ప్రభుత్వం | 70 |
| 2 | రిజర్వ్ బ్యాంకు | 20 |
| 3 | జీవిత భీమా సంస్థ భీమా కంపెనీలు, ప్రజలు | 60 |

ఈ సంస్థ ఇప్పటివరకు (అనగా 31.12.58 వరకు) రూ 1 41 కోట్లు ఋణాలుగా మంజూరు చేసింది 98 పారిశ్రామిక సంస్థలకు రూ 67 లక్షలను అప్పుడే ఇచ్చింది

వివరాలు —

| | పరిశ్రమ | సంఖ్య | మొత్తం మంజూరు | ముందు ఇచ్చినది |
|---|---|---|---|---|
| | | | రూ లక్షలు | |
| (1) | వస్త్ర పరిశ్రమ | 8 | 19 90 | 8 10 |
| (2) | బియ్యపు పిండి మిల్లులు | 23 | 9.47 | 2 92 |
| (3) | ముద్రణాలయాలు | 10 | 6 50 | 3 90 |
| (4) | తక్కువ రకపు ఇంజనీరింగ్ | 16 | 8 88 | 5 44 |
| (5) | కెమికల్స్ | 5 | 11 70 | 4.03 |
| (6) | నూనె | 14 | 31 43 | 15 24 |
| (7) | పుగాకు | 8 | 9.71 | 5.47 |
| (8) | ఇతరమైనవి | 14 | 43 64 | 22 04 |
| | మొత్తం | 98 | 141.23 | 67 14 |

ఈ సంస్థ విధించే వడ్డీరేటు 6½ శాతం అయితే ఇచ్చిన డబ్బును, ఏర్పాటు గడువు పెట్టిన తేదీల నాటికి ఇచ్చివేస్తే 1/2 శాతం ముదరా వుంటుంది.

1958_59 సంవత్సరంలో ఈ సంస్థ మొత్తం సంపాదన రూ 7.25 లక్షలుంటుందని అంచనా వేయబడింది. ఇందులో రూ 4.00 లక్షల నిర్వహణ ఖర్చులకు, పన్నులకు, విలువలకు వినియోగింప బడుతాయి ఇంక రూ. 3 25 లక్షల మిగులు వుంటుంది. సూచింపబడిన కనీస డివిడెండ్ 3½% ను సంస్థ చెల్లించగలిగేందుకు గాను ప్రభుత్వం రూ 2.00 లక్షల 'సబ్సిడీ' ఇస్తుంది.

## ప్రభుత్వ ఋణం

1959 మార్చి నెలాఖరుకు ప్రభుత్వ ఋణ బాధ్యత రూ. 169.57 కోట్లదాకా వుంటుంది. 1959-60 లో కేంద్ర సహాయం రూ. 20.19 కోట్లు ఉంటుందని అంచనా వేయబడింది. పొదుపు ఉద్యమం బహిరంగ మార్కెట్ ఋణాల ద్వారా రూ. 10 కోట్లు రాగలవు. కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఋణాల చెల్లింపు నిమిత్తమై రూ. 11.01 కోట్ల మొత్తం కేటాయించబడింది. ఈ విధంగా ప్రభుత్వ ఋణ బాధ్యత 1959-60 లో మరొక రూ. 18.20 కోట్లు పెరిగేటట్లు వుంది. 1960 మార్చి నెలాఖరుకు రూ. 187.35 కోట్లు వుంటుంది. 1959-60 బడ్జెట్లో ప్రభుత్వ ఋణం వడ్డీ గాను కేటాయింపు రూ. 6.06 కోట్లకు పెరిగింది.

ప్రభుత్వ ఋణం చెల్లింపు వగైరాల ఫలితంగా రాష్ట్ర ఆర్థిక వసతులకు తాకిడి ఎక్కువ అవుతోంది. ఇదే లేకపోతే ప్రణాళిక స్కీములను మరింత వేగంగా అమలు జరుపటానికి వాటిని వినియోగించవచ్చును. రెండవ ఆర్థిక విచారణ సంఘం ఈ ఇబ్బందులను గుర్తించింది. రాష్ట్రాలకిచ్చే కేంద్ర ఋణాలను స్థిరీకరించే స్కీమును సిఫార్సు చేసింది. ఇందువల్లనగా వడ్డీ విషయంలో కొంత సహాయం సమకూరవచ్చును. కేంద్ర ఋణాల చెల్లింపును వాయిదా వేయవచ్చునని కూడా సూచించబడింది.

కాని పైన చెప్పిన ఋణాల స్థిరీకరణ స్కీమును కేంద్ర ప్రభుత్వం అమలు జరుపనందుకు మేము అందరిలోపాటు నేను ఆశాభంగం పడ్డాను. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం విడివిడిగా రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతానని మాట అయితే ఇచ్చింది. గాని, మరి ఇంతవరకు ఈ విషయమై ఏమీ జరగనందుకు విచారిస్తున్నాము. కనీసం 1959-60 లోనైనా ఈ పని రాష్ట్రాలకు సంతృప్తికరంగా జరగగలదని ఆశిస్తాను.

ప్రజల ప్రాథమిక అవసరాల విషయంలో మన బాధ్యతలు మాత్రం పెరిగిపోతున్నాయి. కాని వసతులు పెరుగుతున్నట్లు లేదు. మనకు కేటాయించిన విషయాలను గురించి పన్నులు వేయటంలో ఇంచుమించు ఊపిరాడని స్థాయిని చేరుతున్నామని అనిపిస్తుంది. చాలా వెసులుబాటున్న వసతులు గల కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇంకా ఎక్కువగా సహాయం చేయాలి. ఈ సారి వేయబోయే ఆర్థిక విచారణ సంఘం ఈ విషయాన్ని బాగా క్షుణ్ణంగా పరిశీలించగలరని, కేంద్ర ఎక్సైజు డ్యూటీలకు సంబంధించే అన్ని విషయాల సందర్భంలోనూ ఇంకెక్కువ వాటాను కేటాయించగలదని నమ్ముతున్నాను.

## పొదుపు ఉద్యమం

1958-59 సవరింపు అంచనాల్లో చిన్న పొదుపు ఉద్యమం క్రింద రూ. 3.41 కోట్ల మొత్తం జమచూపబడింది. ఇందులో రాష్ట్రానికి రావలసిన గత సంవత్సరాల

బకాయీల క్రింద రూ 1 66 కోట్ల మొత్తం చేర్చబడింది ఇప్పటి వసూళ్ళ మూలంగాసుమారు రూ 1 75 కోట్లు రావచ్చును ఇదేమంత సంతృప్తికరమైన విషయం కాదు: 1958-59 లో మొత్తం రూ 9 25 కోట్లు వసూళ్ళు కావలసివుంది కాని ఇప్పటికి సుమారు రూ 3 5 కోట్లు వసూలైనాయి

వచ్చే సంవత్సరంలో గ్రామీణ ప్రాంతంలోని ప్రతి పురుషుడు, స్త్రీ పొదుపు వుద్యమంలో పాల్గొనేట్టు చేయాలి. ఈ చిన్న పొదుపు వుద్యమం ఏ ప్రయోజనాల కోసం ఏర్పాటు చేయబడిందో వారికి వివరించాలి అప్పుడు వారు ముందుకు వచ్చి సాయపడుతారు వసూళ్ళు ఎక్కువవుతాయి వికర వసూళ్ళలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాక్రింద కనీసం రూ 4 కోట్లు సంపాదించుకొ గలుగుతుంది ఈవిషయంలో గౌరవ సభ్యులందరి సహాయాన్ని తోడ్పాటును అర్థించ సాహసిస్తున్నాను వారి అమూల్య సూచనలకోసం ఎదురు చూస్తున్నాను

## హరిజనుల, వెనుకబడ్డ వర్గాల సంక్షేమం

హరిజనులు, వెనకబడిన వర్గాలు వగైరాల సంక్షేమాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం తలపెట్టే వివిధ కార్యక్రమాలకు గాను స్థాయీబడ్జెట్‌లో రూ 1 61కోట్ల మొత్తం, రెండవభాగపు స్కీముల క్రింద రూ 10 లక్షలు 1959-60 బడ్జెట్ అంచనాల్లో కేటాయించబడినవి, ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపు రూ 1 3 కోట్లు మాత్రమే. రూ 1 61 కోట్ల కేటాయింపు వివరాలు :—

| | | | (రూ లక్షలలో) |
|---|---|---|---|
| పద్దు | ప్రణాళిక స్కీములు | ప్రణాళికలో లేనివి | మొత్తం |
| హరిజన సంక్షేమం | 42 33 | 100.85 | 143 18 |
| వెనకబడ్డ వర్గాలు | 9 26 | 8 85 | 18 11 |

రెండవభాగపు స్కీముల రూ 10 లక్షల కేటాయింపు ఈ విధంగా ఖర్చు చేయబడుతుంది :—

| | రూ లక్షలు |
|---|---|
| 1. హరిజనుల గృహనిర్మాణ స్కీములకు అదనపు కేటాయింపు .... .... | 4 00 |
| 2. వెనకబడ్డ వర్గాలకు విద్యావసతులను, స్కాలర్ షిప్‌లను సమకూర్చటానికి అదనపు కేటాయింపు ... ... | 3.00 |

| | | |
|---|---|---|
| 3 | వెనకబడ్డ వర్గాలకు చెందిన పేద బాలబాలికలకు విద్యావసతులను, స్కాలరుషిప్పులను వగు సమకూర్చేందుకై కేటాయింపు | 3 00 |
| | మొత్తం | 10 00 |

రాజ్యాంగంలో నిర్దేశించిన 'వెనకబడ్డ వర్గాల' కు చెందని పేదవారికి ఆర్థిక సహాయాన్ని అందించే ఏర్పాటు ఏదీ లేదని వివిధ సందర్భాల్లో తెలియవచ్చింది. వీరి పట్ల ఇలా సహాయం చేయాలనే అభిప్రాయంపట్ల ప్రభుత్వానికి పూర్తి సానుభూతి వున్నది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను, ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఈ నిమిత్తమై వచ్చే ఏడాది బడ్జెట్‌లో రూ. 3 లక్షలు కేటాయించబడినవి—ప్రారంభంగా.

### పొదుపు సంఘం

గత సంవత్సరం ఏర్పాటుచేసిన పొదుపు సంఘం—ప్రభుత్వ ఖర్చును తగ్గించటానికి సూచనలు చేయవలసిందిగా ఏర్పరచిన సంఘం—ప్రభుత్వ ప్రధాన కార్యాలయములోని శాఖలన్నిటి పని విధానాలను పరిశీలించటం పూర్తిచేసింది. అలాగే శాఖాధిపతుల ఆఫీసుల్లో కూడా పనివిధానాన్ని పరిశీలించటం జరిగింది. ఈ సంఘం చేసిన సిఫార్సులబట్టి ఏడాదికి సిబ్బంది ఖర్చు విషయంలో రూ. 33.70 లక్షలు ఆదా అవుతాయి. మిగతా శాఖాధిపతుల ఆఫీసుల పరిశీలన రెండు మూడు నెలల్లో పూర్తి అవవచ్చును. జిల్లా ఆఫీసుల పరిశీలనకూడా ఆరంభమైంది. సూచనలు త్వరలో ప్రతిపాదించబడతాయి. ఆఫీసు విధానాల సంస్కరణ, ప్రభుత్వ ఆఫీసుల్లో సామర్థ్యాన్ని అభివృద్ధి పరచటం, ఖర్చులో దుబారాను నివారించటం, అన్ని స్థాయిల్లోని అధికార్లకు ఇంకెక్కువ ఆఫీసు అధికారాలను, ఆర్థిక అధికారాలను ఇవ్వటం—వీటికి సంబంధించిన వివిధ సూచనలను ఈ సంఘం నిశితంగా పరిశీలిస్తోంది. వీటి విషయం నిర్ణయాలు జరిగాక, పరిపాలనా వ్యవస్థ దక్షత పెరగటమేగాక, ఇంకా ఎక్కువ పొదుపుకుకూడా అవకాశం లభిస్తుంది. అయితే సిబ్బంది తగ్గింపు విషయంలో ఈ సంఘం చేసిన సూచనలను అమలుజరపటంలో తగినంత ఎక్కువ కాలం వుద్యోగాల్లో వారికి సాధ్యమైనంతవరకు కష్టం కలగకుండా వుండేట్టు తగిన శ్రద్ధ చూపబడుతోంది.

### క్రీడాసంఘము

రకరకాల ఆటలను ప్రోత్సాహపరచేందుకై ఒక క్రీడాసంఘం ఏర్పాటు చేయబడింది. ఈ నగరపు సాంప్రదాయాలకు, అవసరాలకు అనుగుణంగా వుండే ఒక

పెద్ద క్రీడారంగస్థలాన్ని జాతీయ నాటక రంగాన్ని నిర్మించటానికి ఏలుబడిలో కాల క్రమేణ పూనుకోవాలని వున్నది

## స్థానిక సంస్థల ఆర్థిక వసతులు

వివిధ ప్రయోజనాలకు వివిధ పద్ధతుల క్రింద, స్థానిక సంస్థలు పంచాయితీలు ప్రభుత్వం నుంచి సహాయాన్ని పొందుతున్నాయి కాని పరిస్థితి స్పష్టంగా గోచరం కావటం లేదు ఇప్పటి ఏర్పాట్లు మారాలని అనిపిస్తుంది అందుకని స్థానికసంస్థల ఆర్థిక అవసరాలను గురించి క్షుణ్ణంగా పరిశీలన జరపాలని, సమగ్ర దృక్పథాన్ని అవలంభించాలని సూచించబడినది స్థానిక సంస్థలకు పంచాయతీలకు అదనపు ఆర్థిక సహాయాన్ని సమకూర్చటానికి గామ భూమి శిస్తులో సహేతుకంగా వుండేట్టు కొంత భాగాన్ని కేటాయించటానికి ప్రభుత్వం అంత సంకోచించదు

## క్షామపీడితుల సహాయనిధి

తీవ్రక్షామం, వరదలు, తదితర ప్రకృతి ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో సహాయ కార్యక్రమాలకు, ఇతర కార్యక్రమాలకు వినియోగించేందుకని క్షామపీడితుల సహాయనిధికి, ఆర్థిక విచారణ సంఘపు సిఫార్సులననుసరించి గత సంవత్సరము రూ. 75 లక్షలను సమకూర్చాలని నిర్ణయం చేయబడింది శ్రీకాకుళం విశాఖపట్నం, నెల్లూరు, కడప, ఇతర ప్రాంతాల్లో వరదలకు గురయిన ప్రజలకు సహాయపడటంలో ఈ ఏడాది ఈ నిధి ఎంతో వుపయోగపడింది క్షామనిధి విషయమై చేసిన రూ. 75 లక్షల కేటాయింపు ఈ ఏడాది సవరింపు అంచనాలలోను, అలాగే వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాల్లోను పేర్కొన బడినది.

## పనినిబట్టి వేతనం పొందేవారికి కరువు భత్యం

కరువు భత్యం పబ్లిక్‌వర్క్స్ శాఖ, ఇతర శాఖలకు చెందిన "పనినిబట్టి వేతనంపొందే" (వర్క్ ఛార్జిడ్ ఎస్టాబ్లిష్ మెంట్) సిబ్బందికికూడా కరువు భత్యంలోని అడ్‌హాక్ పెరుగుదలను మంజూరు చేయటానికి ప్రభుత్వం నిశ్చయించిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను

## నిర్బంధ ప్రాథమిక విద్య

నిర్బంధ ప్రాథమిక విద్యను తెలంగాణా ప్రాంతానికి కూడా వర్తింపజేయాలని సూచింపబడింది దీనికి సంబంధించిన ఆర్థిక వివరాలను. కార్యక్రమాన్ని దఫాల వారీగా ఏర్పాటుచేసే విషయం గురించి వివరాలను విద్యాశాఖ తయారు చేస్తోంది. కావలసిన ఖర్చును గురించి నిర్దుష్టమైన అంచనా లేకపోవటంమూలంగా, 1959-60 బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపు చేయబడింది

## ప్రకృతి వైద్యం హోమియోపతి

మన ఆరోగ్య శాఖ పెరిగిపోతోంది. ప్రతి సంవత్సరమూ పైన వైద్య ప్రయోజనాలను ముఖ్యంగా గ్రామ ప్రాంతాలకు విస్తారంగా సమకూర్చేందుకు పెద్ద పెద్ద కేటాయింపులు చేయబడుతున్నాయి కాని మిగతా వైద్య విధానాలు, ఆ పై ప్రకృతివైద్యం హోమియోపతీలాంటి వాటిపట్ల తగినంత శ్రద్ధ చూపటము లేదు. వీటి విషయంలో ఎప్పుడైనా ఎంతో కొంత ప్రారంభించాలి. 1959-60 అంచనాల్లో యిందుపైన ఒక కేటాయింపు చేసింది

## గోదావరి ఆనకట్ట

ధవళేశ్వరం వద్ద ఆనకట్ట తలుపులను 3' నుంచి 6' దాకా పెంచాలనే ప్రతిపాదనను కొన్నాళ్లుగా పూండీకోవి నీటిపారుదల పరిశోధనా కేంద్రం పరిశీలిస్తోంది ఇలా పెంచితే ఆనకట్టకేమైనా హాని కలుగుతుందా అని విచారించగా, పెద్ద ప్రమాదమేమీ లేదని తేలింది ఈ పనిమూలంగా మొదటి పంట క్రింద అదనంగా 1 10,000 ఎకరాలకు రెండవ పంట క్రింద 60,000 ఎకరాలకు నీటిపారుదల లభించవచ్చును ఈ స్కీము రెండవ ప్రణాళికలో లేదు ఆర్థికంగా మాత్రం స్కీము లాభదాయకంగానే వుంది వివరంగా పరిశీలించేందుకు, ఇందుకై ఒక ఏడాది పాటు ప్రత్యేక డివిజన్ ఏర్పాటుకు ముఖ్య ఇంజనీరు అనుమతిని కోరారు ప్రాథమిక అంచనాల బట్టి స్కీముకు సుమారు రూ 2 7 కోట్లు ఖర్చు కావచ్చును చాలామంది శాసనసభ్యులు, ఆ ప్రాంతానికి చెందిన కొందరు ముఖ్యులు ప్రాజెక్టుకు డబ్బును సమకూర్చటంలో తోడ్పడుతామని ప్రభుత్వానికి హామీ యిచ్చారు ప్రాజెక్టువలన లాభం పొందేవారు ఇతరులు తగినంత ధనసహాయం చేస్తేనే ఈ ప్రాజెక్టును పూనుకొనటానికి వీలవుతుంది. ఇంతలో ప్రతిపాదనను పూర్తి పరిశీలన జరిగేలోపు వచ్చే ఏడాది బడ్జెట్‌లో నామమాత్రపు రూ 100 గ్రాంటు చేయబడింది

## వంశధార ప్రాజెక్టు

వంశధార ప్రాజెక్టు విషయమై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తయారుచేసిన ప్రతిపాదనలను, అంచనాలను కేంద్ర జలవిద్యుత్తు సంఘం పరిశీలిస్తోంది ఆ సంఘపు ఆమోదం అందగానే, ఒరిస్సా ప్రభుత్వంతో వారి అంగీకారాన్ని పొందటానికిగాను సంప్రదింపులు జరుపబడుతాయి ప్రాథమికమైన పనులను ఆరంభించటానికి ఆ తర్వాత తగిన చర్యలు తీసుకొనబడుతాయి.

## పోచంపాడు ప్రాజెక్టు

ఆదిలాబాదు జిల్లా పోచంపాడు వద్ద గోదావరిపై ఒక మధ్య రకపు ప్రాజెక్టును నిర్మించే విషయం గుర్తించి పరిశోధన జరుపబడింది రెండవ ప్రణాళిక గ్రా

వులోనే ప్రారంభించాలనే వుద్దేశతో ఒక నివేదిక కూడా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడుతోంది

## తుంగభద్ర ఎగువ కాలువ

తుంగభద్ర ఎగువ కాలువ నిమిత్తమై రూ 56 27 లక్షల మొత్తం బడ్జెట్‌లో కేటాయించబడింది ఇందులో కొంత భాగం ఉమ్మడి పనులకు గాను మైసూరు ప్రాంతంలో ఖర్చు అవుతుంది మిగతా భాగం ఆంధ్ర ప్రాంతంలో ఖర్చు అవుతుంది స్కీమును సత్వరంగా అమలు జరిపేందుకు గాను ఈ ఏడాదిలోనే ఈ గ్రాంటుకు అదనంగా అవసరమైతే ప్రభుత్వం రూ. 25 నుంచి రూ 30 లక్షల దాకా సమకూరుస్తుంది

## రవాణా సౌకర్యములు

గౌతమి, తుంగభద్ర నదులపై వంతెనల పని తృప్తికరంగా సాగిపోతోంది. రాష్ట్ర స్వంత వసతులతోనే భద్రాచలం వంతెనను నిర్మించడం కూడా ప్రారంభమైంది రంగాపురం-గద్వాల్ వంతెనను, పెన్నమీద ఒక వంతెనను సాధ్యమైనంత త్వరలో నిర్మించటానికి పూనుకోవాలని ఉన్నది ఈ వంతెనలు పూర్తి అయ్యాక రాష్ట్రములో రవాణా విషయంలో ఉంటున్న ముఖ్య అవరోధం తొలగిపోతుంది

## గ్రామీణ విద్యుచ్ఛక్తి

1-11-1956 ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటయినప్పటినుంచి విద్యుచ్ఛక్తి రంగంలో సాధించిన అభివృద్ధి ముదావహంగా ఉంది రెండవ ప్రణాళిక ఆరంభంనాటికి ఆంధ్ర ప్రదేశ్‌లో తలసరి విద్యుచ్ఛక్తి వినియోగం సుమారు 7 ఉంది ఇప్పుడు 10 రెండవ ప్రణాళిక ముగింపునాటికి 15 దాక పెరగవచ్చు గ్రామీణ విద్యుచ్ఛక్తికి ప్రత్యేక ప్రాముఖ్యము చూపబడుతోంది ప్రతి సంవత్సరమూ ప్రణాళిక కేటాయింపును మించిన ధనం ఎక్కువెక్కువగా సమకూర్చబడుతోంది మూడవ ప్రణాళికలో విద్యుచ్ఛక్తి తరుగు ఉండవచ్చుననే ఆలోచనతో ప్రభుత్వం శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి స్కీము విషయమై పరిశోధనలు జరపటం ఆరంభించింది ఈ స్కీము మూలంగా 5 లక్షల కిలోవాట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావచ్చును ఇందుకని అవసరమైన సిబ్బందిని మంజూరుచేయటం జరిగింది.

విద్యుచ్ఛక్తి బోర్డును నెలకొల్పాలని కూడా ప్రభుత్వం అనుకుంటోంది. 1959 ఏప్రిల్ 1 వ తేదినుంచి అది పనిచేయటం ప్రారంభం కావచ్చును

## రసాయనిక ఎరువుల ఫ్యాక్టరీ

రాష్ట్రపు వ్యవసాయ భూముల్లో నైట్రోజన్ ఎరువులను వేస్తే, అధిక ఉత్పత్తికి మంచి ఊతం వస్తుంది. ఈ ఎరువులు (అమ్మోనియం సల్ఫేట్ వగైరా)

ఏడాదికి సుమారు 2 లక్షల టన్నులు కావాలి. కాని ఇందులో కొంత భాగమే ప్రస్తుతం సమకూడుతోంది. ఇలాంటి ఎరువుల ఫ్యాక్టరీ ఏదీ రాష్ట్రంలో లేదు. తగిన పరిస్థితులన్నీ అనుకూలంగా ఉన్నప్పటికి సుమారు రూ 25 కోట్లు ఖర్చు అయ్యే పెద్ద ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు గాను ప్రభుత్వం ఒక స్కీమును తయారు చేసింది. ఇందులో ఇంచుమించు సగం విదేశ ద్రవ్య మారకానికి సంబంధించి ఉంటుంది. ఇక ఇందులో "రూపాయి" కి చెందినంతవరకు రాష్ట్ర ప్రభుత్వమూ, భారతదేశ పారిశ్రామిక ఆర్థిక సంస్థ అప్పుడే ఈ ప్రాజెక్టులో ఆసక్తి చూపుతున్న రాష్ట్ర రైతాంగమునుంచి వాటా ధనం రూపంలో ధనసహాయం, వీటి ద్వారా తగిన పైకమును సమకూర్చుకోడం కష్టంకాదు. అయితే విదేశ ద్రవ్య మారక పరిస్థితి మాత్రం ప్రస్తుతం క్లిష్టంగా ఉంది. కాని వాటాధనంతో పెట్టుబడి రూపంలోగాని ఎరువుల ఉత్పత్తి ఆరంభమయాక దఫాల వారీగా చెల్లించే ఋణ రూపంలోగాని విదేశ ద్రవ్యం లభిస్తే అప్పుడు తక్షణం దానిరాకడ అంత పెద్ద చిక్కులోది కాదు. అప్పుడు ఇక కాలహరణ మనేది లేకుండా ప్రాజెక్టు నిర్మాణానికి పని ఆరంభించటానికి వీలు వుంది. వచ్చే ఏడాది బడ్జెట్ అంచనాల్లో ఇందు నిమిత్తమై రూ 25 లక్షల నామ మాత్రపు కేటాయింపు చేయబడింది.

### భూమి శిస్తు సంస్కరణల సంఘం

గౌరవ సభ్యులందరికీ తెలుసు. రాష్ట్ర వివిధ ప్రాంతాల్లో అమలులోవున్న భూమి శిస్తు విధింపు విధానాలను రేట్లను నీటితీరువ విధానాలను, రేట్లను పరిశీలించి వాటిని ఒక ప్రమాణానికి, స్థాయికి మార్చటానికి తగిన సిఫార్సులు చేయవలసినదిగా శ్రీ కె యస్ అనంతరామన్, ఐ సి యస్ అధ్యక్షతన ఒక సంఘాన్ని 1957 డిసెంబరులో ప్రభుత్వం నియమించింది.

గడచిన నెల ఆఖరులో ఈ సంఘం తన నివేదికను సమర్పించింది. భూమి శిస్తు, నీటి పారుదల, తదితర విషయాలు వీటికి సంబంధించిన వివిధ విషయాలకు సంబంధించిన సమగ్ర నివేదిక ఇది. అచ్చులో ఉంది. సభ్యులకు త్వరలో ప్రతులు అందుతాయి.

### తెలంగాణా సెక్యూరిటీలు

హైదరాబాదు రాష్ట్రపు పెట్టుబళ్లలో తెలంగాణా వాటాక్రింద ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రాప్తించిన "గిల్ట్-ఎడ్జ్‌డ్" సెక్యూరిటీలు ఇతర సెక్యూరిటీలు మరొకందుకు దేనికీ వినియోగం చేయబడలేదు. అవి పదిలంగానే ఉన్నాయి. వాటినమ్మగా ఆ వచ్చినదానిని తెలంగాణా అభివృద్ధికి వినియోగించాలని ప్రభుత్వం ఒకప్పుడు భావించింది. తెలంగాణా డబ్బు తెలంగాణా అభివృద్ధికే వినియోగించబడుతుందని నాకు పూర్వమున్న ఆర్థికమంత్రి మాట ఇచ్చాడు. అదే నేను పునరుద్ఘాటిస్తున్నాను.

## ముగింపు

క్రితం బడ్జెట్ సమర్పణ తర్వాత కొత్త లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికైన సభ్యులకు నామినేట్ చేయబడిన సభ్యులకు స్వాగతమిచ్చే అవకాశం మనకు వచ్చింది రాష్ట్రపతి డా రాజేంద్ర ప్రసాద్ 1958 జులై 7 వ తేదిన కౌన్సిలుకు ఘనంగా ప్రారంభోత్సవం చేశారు మిగతా పెద్ద రాష్ట్రాలలో లాగానే ఆంధ్రప్రదేశ్‌లోనూ ఇప్పుడు తొలిసారిగా శాసనసభ శాసన కౌన్సిల్ రెండూ ఏర్పడినాయి చాలా పరిమిత నియోజక వర్గాల్లోంచి ఎన్నుకోబడినప్పటికి, కౌన్సిల్‌లోని మన మిత్రులు ఎంతో అండదండలుగా ఉంటారని, రెండవ సభ ప్రయోజనాన్ని జయప్రదంగా నెరవేర్చగలరని నమ్ముతున్నాను

రెండవ ప్రణాళిక నాల్గవ సంవత్సరములో ఉన్నాం ప్రణాళికను పూర్తిగా అమలుజరపడం మన నిశ్చిత లక్ష్యం మొదటి రెండు ప్రణాళికలను తయారు చేయడంలో అమలు జరపటంలో పొందిన అనుభవంతో మూడవ ప్రణాళికను ఇంకా పెద్దదిగా వేసుకోగలమని, ఈ మధ్య ప్రధానమంత్రి చెప్పినట్లు సరిగా అభివృద్ధి పొందని ఆర్థిక వ్యవస్థస్థాయినుంచి అభివృద్ధిచెందిన వ్యవస్థ స్థాయికి దేశాన్ని ఉద్ధరించుకోగలమనే ఆశిస్తున్నాము పారిశ్రామిక అభివృద్ధి విషయంలో ఇప్పుడున్న ప్రాంతీయ తారతమ్యాలు మూడవ తదనంతర ప్రణాళికల్లో సర్దుబాటు కాగలవని కూడా ఆశిస్తున్నాను

1953 అక్టోబరులో బయలుదేరిన మనం చాలాదూరం సాగిపోయాం మన ప్రజలు ఈ యాత్రలోని ఇబ్బందులను ఉత్సాహంతో ఎదుర్కొన్నారు మనం సాధించిన అభ్యుదయం ఎంతో తృప్తికరంగా ఉంది భవిష్యత్తు మరింత ధైర్యంతో, ఆత్మ విశ్వాసంతో పురోగమించగల సాహసాన్నికూడ చేకూర్చింది.

నాకు పూర్వం ఆర్థిక మంత్రిగావున్న డా గోపాలరెడ్డిగారు ఆంధ్రరాష్ట్ర ఆర్థిక మంత్రిగా క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చింది ఎందుకంటే వసతులు తక్కువగా ఉండె. ఇప్పుడు పరిస్థితి కొంత బాగుపడ్డది ఎందుచేతనంటే —మన పన్నుల విధింపు ప్రయత్నమువల్ల, ఆర్థిక విచారణ సంఘపు సిఫార్సు ననుసరించిన్ని ప్లాను స్కీములకున్నూ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయంవల్ల అయినప్పటికి మన అవసరాల కింకా ఇది సరిపోదు రిజర్వుబ్యాంకు కూడా లావాదేవీల సర్దుబాట్ల విషయంలో చూపిన సహకారంవల్లకూడా పరిస్థితి మెరుగైంది

ఆర్థికశాఖ అధికారులు, ఉద్యోగులు పడినకష్టానికి వారిని ప్రశంసిస్తున్నాను. ముఖ్యంగా ఆర్థిక కార్యదర్శి శ్రీ సి దామోదరరెడ్డిగారిని, డిప్యూటీ ఆర్థిక కార్యదర్శి శ్రీ యం ఏ. అబ్బాసీగారిని అభినందిస్తున్నాను

### జై హింద్

మిస్టర్ స్పీకర్ : 24 వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ సమావేశం వాయిదా వేయడమైనది

***The House then adjourned till Nine of the clock on Tuesday, the 24th February, 1959.***

## అనుబంధం—ఒకటి

### 1957-58 నుండి 1959-60 వరకు ప్రభుత్వ ఆర్థిక స్థితిగతుల సంగ్రహ నివేదిక

| పద్దుల వివరము | 1957-58 లెక్కలు | 1958-59 సవరించబడిన అంచనా | 1959-60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | రూ. లక్షలలో | రూ. లక్షలలో | రూ. లక్షలలో |
| ప్రారంభ నిల్వ (క) | 184 35 | 300 30 | 481 27 |
| రెవిన్యూ ఖాతా— | | | |
| ఆదాయం | 6232 63 | 6828 14 | 7129 27 |
| వ్యయం | 5510 92 | 6479 60 | 7166 30 |
| మిగులు (+) లోటు (—) (గ) | +721 71 | +348 54 | —37 03 |
| పెట్టుబడి ఖర్చు— | | | |
| ప్రభుత్వ వ్యాపార ప్రణాళికలు మినహా పెట్టుబడి ఖర్చు | 2508 43 | 2488 69 | 2839 34 |
| ప్రభుత్వ వ్యాపార ప్రణాళికలు | 19 21 | —76 46 | —9 45 |
| మొత్తము (చ) | 2527 64 | 2412 23 | 2829 89 |
| అప్పులు, అడ్వాన్సులు (జ) (ఇచ్చిన నికర మొత్తాలు) | —215.38 | —2 72 | —219 36 |

అనుబంధం ఒకటి—తరువాయి

ఏ ఆదాయం—(తరువాయి)

| పద్దుల వివరము | 1957—58 లెక్కలు | 1958—59 సవరించబడిన అంచనా | 1959—60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| ప్రభుత్వ ఋణం— | | | |
| సంవత్సర గడువుతో తీర్చవలసిన ఋణములు | —89 16 | —522 20 | |
| కేంద్ర ప్రభుత్వము వద్దనుండి తీసుకున్న ఋణములు— | | | |
| చిన్న మొత్తముల పొదుపు వసూళ్లు | 155 69 | 341 00 | 400 00 |
| ఇతర ఋణములు | 2665 10 | 2567 89 | 2018 97 |
| ప్రజల నుండి తీసుకొన్న బహిరంగ ఋణములు | 656 15 | 548 93 | 600 00 |
| ఇందులో తిరిగి చెల్లించవలసినవి తీసివేయగా | —1234 83 | —1014 99 | —1190 92 |
| నికరం (ట) | +2152 95 | +1920 63 | +1828 05 |
| అవసర (కంటిన్‌జెన్సీ) నిధి (నికరం) (డ) | +20 03 | | |
| ఇతర ఋణాలు డిపాజిట్లు, చెల్లింపులు వగైరా వ్యవహారాలు (త) | —36 22 | 341 75 | +547 74 |
| ముగింపు నిల్వ (ద) | 300 30 | 491 27 | —219 22 |

## అనుబంధం — రెండు

### వివిధ ఖాతాలలో ఆదాయ వ్యయాల సమీక్ష

సూచన — 1955-56 లెక్కలు ఆంధ్రకు మాత్రమే సంబంధించినవి 1956-57 లెక్కలలో ఆంధ్రప్రాంతమునకు సంబంధించిన పూర్తి సంవత్సరం అంకెలున్నూ, తెలంగాణమునకు సంబంధించిన ఆఖరి 5 నెలల అంకెలున్నూ చేరియున్నవి

### ఎ ఆదాయం

| పద్దుల వివరము | 1955-56 లెక్కలు | 1956-57 లెక్కలు | 1957-58 లెక్కలు | 1958-59 సవరించిన అంచనా | 1959-60 బడ్జెట్ అంచనా |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు |
| I ఆదాయపు పన్ను కాని యూనియన్ ఎక్సైజు పన్నులు కేంద్ర ఎక్సైజు పన్నులు ఎస్టేటు సుంకము రైల్వే ఛార్జీలపై పన్ను | 436 42 | 534 76 | 1,007 81 | 1,333 78 | 1 351 12 |
| మొత్తం | 436 42 | 534 76 | 1,007 81 | 1 336 78 | 1,351 12 |
| II ప్రధానమైన ఆదాయపు పన్నులు | | | | | |
| భూమి శిస్తు (నీటి పారుదల వల్ల వచ్చే ఆదాయంతో సహా) | 497 70 | 751 52 | 1,058 63 | 1,050 89 | 1,161 18 |
| రాష్ట్ర ఎక్సైజు పన్నులు | 9 60 | 272 71 | 633 05 | 684 05 | 674 76 |
| స్టాంపులు | 199 98 | 264 83 | 272 90 | 278 92 | 27[illegible] 92 |
| అడవులు | 52 33 | 158 54 | 246 66 | 250 77 | 254 34 |
| రిజిస్ట్రేషను | 37 44 | 17 15 | 57 59 | 66 03 | 82 78 |

అనుబంధం రెండు (తరువాయి)

ఎ ఆదాయం—(తరువాయి)

| పద్దుల వివరము | 1955—56 లెక్కలు | 1956—57 లెక్కలు | 1957—58 లెక్కలు | 1958—59 సవరించిన అంచనా | 1959—60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు |
| వాహనములమీద | | | | | |
| పన్నులు . | 179 08 | 200 95 | 234 66 | 279 09 | 279 09 |
| అమ్మకం పన్ను . | 321 28 | 598 79 | 893 40 | 788 43 | 797 60 |
| మోటారు స్పిరిట్ పన్నుల | | | | | |
| చట్టం క్రింద అమ్మకాల | | | | | |
| మీద రాబడి | 48 85 | 68 64 | 69 22 | 87 39 | 85 93 |
| ఇతరపన్నులు,సుంకాలు | 60 80 | 100 90 | 133 98 | 85 12 | 99 62 |
| మొత్తం | 1407 06 | 2464 03 | 3600 19 | 3570 69 | 3712 22 |
| III విద్యుచ్ఛక్తి ప్రణాళికల మీద | | | | | |
| రాబడి— | | | | | |
| మొత్తం రాబడి . | 169 59 | 141 06 | 202 44 | 435.88 | 475.00 |
| నిర్వహణ ఖర్చులు . | —101 19 | | | —303 99 | —339 91 |
| నికరం | 68 40 | 141.06 | 202 44 | 131 89 | 135 09 |
| IV ఇతర పద్దుల క్రింద | | | | | |
| రాబడి . . | 442 96 | 703 97 | 1422 19 | 1786.78 | 1980 84 |
| పూర్తి మొత్తం .. | 2354.84 | 3843 82 | 6232 63 | 6823 14 | 7129 27 |

(అనుబంధం రెండు — తరువాయి).

వివిధ రెవెన్యూ ఖాతాలో ఖర్చు

| పద్దుల వివరము. | 1955–56 లెక్కలు | 1956–57 లెక్కలు | 1957–58 లెక్కలు | 1958–59 సవరించిన అంచనా | 1959–60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు |
| I జాతీయ పునర్నిర్మాణ కార్య క్రమాలు— | | | | | |
| విద్య | 515 44 | 672 31 | 1036 92 | 1169 65 | 1380 76 |
| వైద్య వసతి | 125 67 | 185 17 | 298 88 | 323 19 | 359 59 |
| ప్రజారోగ్యం | 74 97 | 78 61 | 125 50 | 177 31 | 219 80 |
| వ్యవసాయం . | 90 88 | 104 96 | 174 52 | 308 89 | 332 11 |
| పశు వైద్యం | [illegible] 19 | 14 64 | 63 31 | 102 48 | 121 87 |
| సహకారం | 35 59 | 58 32 | 36 85 | 13[illegible] 57 | 175 62 |
| పరిశ్రమలు . | 47 79 | 93 12 | 91 13 | 135 25 | 153 41 |
| సివిల్ నిర్మాణాలు | 263 93 | 259 05 | 320 27 | 501 09 | 505 90 |
| జాతీయ వికాస కార్య క్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్, స్థానిక అభివృద్ధి ప్రణాళికలు, జాతీయవిస్తరణ సర్వీసు బ్లాకులు) | .168 22 | 191 01 | 292 56 | 330 86 | 341 48 |
| షెడ్యూలు జాతుల కులాల సముద్ధరణ | .115 67 | 126 48 | 197 45 | 187.03 | 250.43 |
| మొత్తం . | 1462.29 | 1813 67 | 2640 40 | 3377.32 | 3840 91 |

అనుబంధం రెండు-(తరువాయి)

బి రెవెన్యూ ఖాతాలో ఖర్చు-(తరువాయి)

| పద్దుల వివరము | 1955-56 లెక్కలు | 1956-57 లెక్కలు | 1957-58 లెక్కలు | 1958-59 సవరించిన అంచనా | 1959-60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు |
| II ఆదాయం మీద ప్రత్యక్ష ఖర్చులు (లేక ప్రధానమైన ఆదాయం పద్దులకు చెందిన నిర్వహణ ఖర్చులు) . | 256 24 | 310 45 | 419 97 | 481 13 | 497 60 |
| III ఋణముల మీద వడ్డీ వగైరా ఖర్చులు . | 165 49 | 322 42 | 567 88 | 655 68 | 683 52 |
| IV పెన్షన్లు | 81 55 | 114 06 | 200 85 | 223 41 | 249 13 |
| V ఇతర పద్దులు (పరిపాలన, న్యాయ నిర్వహణ పోలీసు వగైరా) . | 318 70 | 1240 72 | 1681 62 | 1742 06 | 1895 14 |
| పూర్తి మొత్తం . | 2884 33 | 3801 32 | 5510 92 | 6479 60 | 7166 30 |

అనుబంధం రెండు—(తరువాయి)

సి రెవిన్యూ ఖాతా వినా ఇతర పెట్టుబడి ఖర్చు

| పద్దుల వివరము | 1955–56 లెక్కలు | 1956–57 లెక్కలు | 1957–58 లెక్కలు | 1958–59 సవరించిన అంచనా | 1959–60 బడ్జెటు అంచనా |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు | రూ లక్షలు |
| I జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమాలు— | | | | | |
| నీటి పారుదల | 647 05 | 804 50 | 1177 74 | 1410 44 | 1447 79 |
| విద్యుచ్ఛక్తి | 684 01 | 912 16 | 798 15 | 425 12 | 481 62 |
| పారిశ్రామికాభివృద్ధి | 2 90 | 34 94 | 204 74 | 171 70 | 273 45 |
| వ్యవసాయాభివృద్ధి పరిశోధన | 32 85 | 9 20 | 26 03 | 52 83 | 42 66 |
| సివిల్ నిర్మాణాలు | 118 96 | 164 25 | 249 07 | 341 94 | 418 92 |
| ఆరోగ్యాభివృద్ధి | 36 16 | 73 34 | —6 93 | 24 87 | 46 03 |
| మొత్తం | 1521 92 | 2094 39 | 2448 80 | 2426 90 | 2710 47 |
| II ఇతర సౌకర్యములు | 144 13 | 29 23 | 78.84 | —14 67 | 119 42 |
| పూర్తి మొత్తం | 1666 05 | 2123 62 | 2527 64 | 2412 23 | 2829 89 |

## అనుబంధం — మూడు

### ఋణ పరిస్థితి నివేదిక

I 1953వ సం అక్టోబరు 1వ తేదీకి పూర్వం ఉమ్మడి మద్రాసు రాష్ట్రం చేసిన ఋణములు

| | 1953వ సం సెప్టెంబరు 30వ తేదీనాటికి నిల్వ తేలిన మొత్తం | 1953వ సం అక్టోబరు 1వ తేదినాటికి ఆంధ్ర రాష్ట్రం వాటా *(తాత్కాలికం) | 1958వ సం మార్చి 31వ తేదీనాటికి నిల్వ తేలిన మొత్తం |
|---|---|---|---|
| | రూ. లక్షలలో | రూ. లక్షలలో | రూ. లక్షలలో |
| 1 ప్రజల నుండి బహిరంగ ఋణాలు— | | | |
| (i) 1963వ సం పు 4% మద్రాసు ఋణం . | 1,033 71 | 306 81 | 306 81 |
| (ii) ఇతర బహిరంగ ఋణాలు | 2,421 02 | 871 57 | 775,02 |
| 2 కేంద్ర ప్రభుత్వము నుండి తీసుకున్న ఋణాలు | 5,935 99 | 2,136 96 | 1,881 75 |
| | 9,390 72 | 3,315 34 | 2,963.58 |

*ఉమ్మడి మద్రాసు రాష్ట్ర ప్రజా ఋణాలను (1963వ సం.పు 4% మద్రాసు ఋణం విషయంలో తప్ప) విభజన ఫలితంగా ఏర్పడిన మూడు రాష్ట్రాల మధ్య కేటాయింపు పూర్తి పరిష్కారం జరిగేలోగా జనాభా ప్రాతిపదిక మీద కేటాయింపు జరిగింది 1963వ సం పు 4 శాతం మద్రాసు ఋణం విషయంలో భారత అధ్యక్షుని ఉత్తరువుల ననుసరించి ప్రత్యేక నిష్పత్తిలో కేటాయింపు జరిగింది.

II. 1953వ సం అక్టోబరు 1వ తేది నుండి 1956వ సం అక్టోబరు 31వ తేదీవరకు పూర్వం ఆంధ్ర రాష్ట్రం చేసిన ఋణాలు (రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా నుండి తీసుకున్న తాత్కాలిక అడ్వాన్సులు చేర్చకుండా)

II 1953 వ సం॥ అక్టోబరు 1 వ తేది నుండి 1956 వ సం॥ అక్టోబరు 31 వ వరకు పూర్వ ఆంధ్ర రాష్ట్రం చేసిన ఋణాలు (రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నుండి తీసుకున్న తాత్కాలిక అడ్వాన్సులు చేర్చకుండా)

| | | ఋణం మొత్తం రూ లక్షలలో | 1958వ సం॥ మార్చి 31 తేది నాటికి నిల్వ తేలిన మొత్తం రూ లక్షలలో |
|---|---|---|---|
| 1 ప్రజల నుండి బహిరంగ ఋణాలు | రూ లక్షలలో | | |
| (1) 1967 సం॥పు 4% ఋణం | 500 16 | 1,156 31 | 1,156 31 |
| (2) 1968 సం॥పు 4% ఋణం | 656 15 | | |
| 2 కేంద్రప్రభుత్వమునుండి తీసికొన్న ఋణములు (వివరములు 'క' పట్టికలో చూపబడినవి) | | 5,169 98 | 3,421 99 |
| | | 6,326 29 | 4,578 30 |

III 1956వ సం॥ నవంబరు 1వ తేదీకి పూర్వం ఉమ్మడి హైదరాబాదు రాష్ట్రం చేసిన ఋణాలు

| | 1956వ సం॥ నవంబరు 1వ తేది నాటికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం వాటా *(తాత్కాలికం) రూ లక్షలలో | 1958వ సం॥ మార్చి 31వ తేదీ నాటికి నిల్వ తేలిన మొత్తం రూ. లక్షలలో |
|---|---|---|
| 1 ప్రజల నుండి బహిరంగ ఋణాలు<br>2. కేంద్రప్రభుత్వము నుండి తీసుకున్న ఋణాలు | 4,208 68 | 4,086 85 |
| | 4 208 68 | 4,086.85 |

*ఉమ్మడి హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వ ఋణాలు, విభజన ఫలితంగా ఏర్పడిన మూడు రాష్ట్రాల మధ్య కేటాయింపు పూర్తి పరిష్కారం జరిగేలోగా, జనాభా ప్రాతిపదిక మీద కేటాయించబడినవి.

IV 1956వ సం॥పు నవంబరు 1వ తేదీ నుండి 1958వ సం॥ మార్చి 31వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము చేసిన ఋణాలు (రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నుండి తీసికొన్న తాత్కాలిక అడ్వాన్సులు చేర్చబడలేదు)

| | ఋణం మొత్తం రూ లక్షలలో | 1958వ సం॥ మార్చి 31వ తేదీనాటికి నిల్వ తేలిన మొత్తం రూ లక్షలలో |
|---|---|---|
| 1 ప్రజల నుండి బహిరంగ ఋణాలు— 2 కేంద్రప్రభుత్వం నుండి తీసికొన్న ఋణాలు (వివరములు 'గ' పట్టికలో చూపబడినవి) | 3,428 61 | 2 801 42 |
| | 3 428 6. | 2,801 42 |

సంగ్రహ పట్టిక

| | తీసికొన్న ఋణం మొత్తం రూ లక్షలలో | 1958వ సం॥పు మార్చి 31వ తేదీనాటికి నిల్వ తేలిన మొత్తం రూ లక్షలలో |
|---|---|---|
| అంశము I మొత్తం | 3,315 34 | 2,963 58 |
| అంశము II మొత్తం | 6 326 29 | 4 578 30 |
| అంశము III మొత్తం .. | 4,208 68 | 4,086 35 |
| అంశము IV మొత్తం | 3,428 61 | 2,801 42 |
| అన్ని అంశాల మొత్తం | 17 278 92 | 14,430 15 |

1959వ సం॥పు మార్చి 31వ తేదీ నాటికి మొత్తం ప్రభుత్వ ఋణం

| | రూ కోట్లలో |
|---|---|
| బహిరంగ ఋణాలు, కేంద్రము నుండి తీసికొన్న ఋణాలు మొత్తం | 144 30 |
| రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా నుండి తీసికొన్న అడ్వాన్సులలో నిల్వ తేలిన మొత్తం | 5 22 |
| జాతీయ వ్యవసాయిక పరపతి సంస్థ నుండి తీసికొన్న ఋణములు | 0 84 |
| | 150.36 |

'క' పట్టిక

1958 సంవత్సరము మార్చి 31వ తేదినాటికి నిల్వతేలిన, కేంద్రప్రభుత్వం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తీసికొన్న ఋణములు

| ఋణం వివరం | మొత్తం | 1958వ సం॥ మార్చి 31వ తేది నాటికి నిల్వ తేలిన మొత్తం | [illegible] |
|---|---|---|---|
| | రూ లక్షలు | రూ లక్షలు | |
| (1) | (2) | (3) | (4) |
| 16. 3-వి (కడపటి ఆరు మాసములు) | | | |
| 1 [illegible] వార్షికాల [illegible] వినియోగ పథకం | 0 [illegible]8 | 0 58 | సంవత్సరమునకు 3 5/8% వడ్డీతో 9 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 2 [illegible] పరిశ్రమాభివృద్ధికి (పెన్షను నుండి ఇచ్చే ఋణం) | 16 21 | 8 99 | వడ్డీ లేదు. రు 12 84 లక్షలు 5 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి రూ 3 21 లక్షలు రెండు సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి రూ 0.16 లక్ష సంవత్సరమునకొకసారి తీర్చివేయాలి (1955వ సం॥ సెప్టెంబరు 14వ తేదీనాడు తీర్చివేయబడినది |
| 3 జాతీయ విస్తరణ సేవా ప్రణాళిక | 3 52 | 2 63 | సంవత్సరమునకు 4 1/8% వడ్డీతో 12 సమాన సంవత్సర వాయిదాలలో చెల్లించాలి. |

'క' పట్టిక (తరువాయి)

| | (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 4 | చిన్న ఓడ రేవుల అభివృద్ధికి | 0 17 | 0 17 | సంవత్సరమునకు 4½% వడ్డీతో 1965–66 సంవత్సరం నుండి 18 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 5 | భారీ నీటిపారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు | 375 00 | 327 52 | సంవత్సరమునకు 4% వడ్డీతో 1957–58 సం॥ నుండి 7 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 6 | 1953వ సం॥ అక్టోబరు 1వ తేదీనాటికి ఆంధ్రప్రాంతంలో నిల్వ ఉన్న ఆహార ధాన్యాలు, ఎరువులు వగైరాల విలువ (స్వల్పకాలపు ఋణముగా పరిగణింపబడినది). | 189 91 | | 1954వ సంవత్సరం అక్టోబరులో తీర్చివేయబడినది |
| 7. | క్షామ ప్రాంతాల శాశ్వతాభివృద్ధి కార్యక్రమాలకు | 4 00 | 4 00 | సంవత్సరమునకు 4½% వడ్డీతో 1959–60 సం॥ నుండి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 8 | అమ్మోనియా సల్ఫేటు వగైరా కొనుగోలు, పంపకములకుగాను ఋణం | 25 62 | | 1954వ సంవత్సరం డిసెంబరు నెలలో తీర్చివేయబడినది. |
| 9 | కేంద్ర సహకారభూమి తనఖా బ్యాంకు ఋణ పత్రాల (డిబెంచర్ల) కొనుగోలు నిమిత్తం | 8 46 | 8 46 | ఋణ పత్రాలు జారిచేసిన తేది నుండి 10 సంవత్సరముల తరువాత ఋణ పత్రాలు తీరుస్తున్నప్పుడు, అసలు తీర్చాలి. జూన్ 1వ తేదీ, డిశంబరు 1వ తేదీతో అంతమగు ప్రతి అర్ధ సంవత్సరమునకు, సంవత్సరానికి 4½% చొ॥ వడ్డీ చెల్లించాలి |

'బి' పట్టిక (తరువాయి)

| (1) | | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 10 | ఫిల్టరు వాయింట్లు గొట్టపు బావుల నిర్మాణానికి | 5 72 | 2 26 | సంవత్సరమునకు 4% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 11 | లిఫ్టు ఇరిగేషను ప్రణాళికలు (కిరాయి కొనుగోలు పద్ధతి) | 6 81 | 3 99 | డిటో |
| 12 | ట్రాక్టర్లతో క్రొత్తసాగు ప్రణాళికలు (కిరాయి కొనుగోలు పద్ధతి) | 6 81 | 0 46 | డిటో |
| 13 | ప్రత్యేక స్వల్ప నీటిపారుదల ప్రణాళికలు | 35 27 | 20.86 | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డీతో 15 సమాన సంవత్సర వాయిదాలతో తీర్చాలి. |
| 14 | పబ్లిక్ వర్క్సు నీటిపారుదల ప్రణాళికలు | 6 12 | 4 84 | (13, 14 కు కలిపి) |
| 15 | లిఫ్టుయిరిగేషను ప్రణాళికలు | 1.65 | | 1954వ సం॥ నవంబరులో తీర్చబడినది. |
| 16 | కర్నూలులో ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని నిర్మాణం | 13 48 | 13.48 | సంవత్సరమునకు $4\frac{1}{2}$% వడ్డీతో 15 సంవత్సరాల అనంతరం తీర్చాలి |
| | | 699 13 | 397.64 | |
| | | 1954-55. | | |
| 1 | ప్రత్తి పంట విస్తరణ ప్రణాళిక | 1 50 | .. | సంవత్సరమునకు $2\frac{1}{4}$% వడ్డీతో తీర్చివేయబడినది |

'క' పట్టిక (తరువాయి)

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 2 చేనేత పరిశ్రమ అభివృద్ధికి | 27 66 | 21 71 | వడ్డీలేదు ఋణముతీసి కొనిన తారీకునుండి రెండు సంవత్సరముల తర్వాత ప్రారంభించి 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 3. జాతీయ అభివృద్ధి ప్రణాళికా ఋణంలో వాటా | 250 00 | 250 00 | 1965 సం॥ 1వ అక్టోబరున తీర్చాలి వడ్డీ మాత్రము సంవత్సరమునకు 3⅞% ప్రతి అర్ధ సంవత్సరము చెల్లించాలి. |
| 4 ఆమోదింపబడిన అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం ప్రత్యేక అభివృద్ధి నిధి (స్పెషల్ డెవలప్‌మెంటు ఫండు) నుండి | 600 00 | 600 00 | సంవత్సరమునకు 4% వడ్డీతో 1958-59 సం॥ నుండి ప్రారంభించి 7 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 5. చిన్న తరిహా పరిశ్రమలకు అప్పులిచ్చేటందుకు | 2.00 | 1 48 | సంవత్సరమునకు 3¾% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 6. అమ్మోనియా సల్ఫేటు వగైరా కొనుగోలు, పంపకములకు | 127.89 | . | సంవత్సరమునకు 3⅝% వడ్డీతో తీర్చబడినది |
| 7. కమ్యూనిటీ డెవలప్‌మెంటు బ్లాకు, జాతీయ విస్తరణ సేవా ప్రణాళిక వగైరా. | 8 78 | 7 16 | సంవత్సరమునకు 4 1/8% వడ్డీతో 12 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 8 చేనేత పరిశ్రమ అభివృద్ధికి | 2.78 | | వడ్డీలేదు. రెండు సమాన సంవత్సర వాయిదాలలో తీర్చివేయ బడినది |
| 9. ట్రాక్టర్లతో కొత్త సాగు ప్రణాళికలు (కిరాయి కొనుగోలు పద్ధతి) | 25.00 | 15.45 | సంవత్సరమునకు 4% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |

'క' పట్టిక (తరువాయి)

| | (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 10 | జాతీయ నీటి సప్లయి పరిశుభ్రతా ప్రణాళిక క్రింద ఋణములు | 25 00 | 3 71 | సంవత్సరమునకు 4% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 11 | చిన్న ఓడ రేవుల అభివృద్ధికి | [illegible] | 1 83 | మొదటి 12 సంవత్సరములకు వడ్డిలేదు తరువాత సంవత్సరమునకు 4½% వడ్డీతో 18 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 12 | నిరుద్యోగ నివృత్తి నిమిత్తం విద్యుచ్ఛక్తి సౌకర్య విస్తరణ ప్రణాళికలకు | 40 00 | 40 00 | 1960–61తో ప్రారంభించి సంవత్సరమునకు 4½% వడ్డీతో 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 13 | అమ్మోనియా సల్ఫేటు ఎగ్రైరా కొనుగోలు పంపకము | 77 11 | | 1958వ సం॥ సెప్టెంబరులో తీర్చబడినది. |
| 14 | ఫిల్టరు పాయింట్లు గొట్టపు బావుల నిర్మాణమునకు, లిఫ్టు యిరిగేషన్ ప్రణాళికలకు (కిరాయి కొనుగోలు పద్ధతి) | 22 50 | 8 92 | సంవత్సరమునకు 4% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 15 | గృహ పరిశ్రమలకు గాను విజయవాడలో క్రయవిక్రయ శాల స్థాపనకు | 0 20 | . | 1956 సం॥లో తీర్చివేయబడినది |
| 16 | క్షామ ప్రాంతాల శాశ్వతాభివృద్ధి కార్యక్రమాలకు | 70 00 | 70 00 | మొదటి అయిదు సంవత్సరములకు వడ్డీలేదు 1960–61 సం॥ నుండి ప్రారంభమై సంవత్సరమునకు 4 1/2% వడ్డీతో 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |

'కె' పట్టిక (తరువాయి)

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 17 ఆర్థికావకాశాల నిమిత్తం అడ్వాన్సులు | 80 00 | | సంవత్సరమునకు 3% వడ్డీతో 1965 వ సం॥ మార్చిలో తీర్చివేయబడినది |
| | 1362 25 | 1040 26 | |
| | 1955-56 | | |
| 1 నాగార్జునసాగర్ ప్రాజెక్టు | 60 00 | 60 00 | షరతులు ఇంకా నిర్ణయం కాలేదు |
| 2 ఆమోదింపబడిన అభివృద్ధి ప్రణాళికలు | 700 00 | 700 00 | సంవత్సరమునకు 4% వడ్డీతో 1959-60 నుండి 7 సమాన సంవత్సర వాయిదాలలో చెల్లించాలి యీ లోగా ప్రతి సంవత్సరం వడ్డీ చెల్లించాలి |
| 3 పట్టణ ప్రాంతాల ఎరువుల వినియోగ ప్రణాళిక .. | 1 00 | 0.67 | సంవత్సరమునకు 4¼% వడ్డీతో 15 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 4 అదనపు స్వల్ప నీటిపారుదల ప్రణాళిక. | 25 09 | 22.58 | |
| 5. ఫిల్టరు పాయింట్లు గొట్టపు బావుల ప్రణాళిక | 5 00 | 4 15 | సంవత్సరమునకు 4% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 6. పట్టణ ప్రాంతాల ఎరువుల వినియోగం, భూమి క్రొత్త సాగు ప్రణాళికలు | 20.08 | 16 50 | |
| 7 ప్రత్యేక స్వల్ప, పబ్లిక్ వర్క్సు నీటి పారుదల ప్రణాళిక | 7 74 | 6.33 | |

కి' పట్టిక తిరువాయి)

| (1) | | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 8 | సహకార పద్ధతి వ్యవసాయము (కాలనైజేషన్) ప్రణాళిక | 0 51 | | 1956-57 సం లో తీర్చి వేయబడినది |
| 9 | మత్స్య ప్రణాళిక | 0 22 | 0 19 | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 10 | అమోనియం సల్ఫేటు కొను గోలు పంపకములకు | 291 19 | | సంవత్సరమునకు 3 1/8% వడ్డీతో 18 నెలల గడువులో తీర్చి వేయబడినది |
| 11 | కమ్యూనిటి డెవలప్మెంటు | 25 13 | 21 73 | సంవత్సరమునకు 4 1/5% వడ్డీతో 12 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 12 | జాతీయ వికాస సెవాప్రణాళిక | 3 27 | 2 83 | |
| 13 | ప్రభుత్వ సహాయం పొందు పారిశ్రామిక గృహ నిర్మాణ ప్రణాళిక | 0 90 | 0 88 | సంవత్సరమునకు 4 1/8% వడ్డీతో 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 14 | స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణాల ప్రణాళిక | 20 00 | 19 68 | సంవత్సరమునకు 4 1/2% వడ్డీతో 30 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |

'క' పట్టిక (తరువాయి)

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 15 లఘు పరిశ్రమలకు | 6 67 | 1 67 | సంవత్సరమునకు 3¾% వడ్డీతో 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి (రూ 4 87 లక్షలు 1956-57 సం లో తీర్చివేయబడినది) |
| 16. క్షామ ప్రాంతాల శాశ్వతాభివృద్ధి కార్యక్రమాలకు | 160 00 | 160 00 | సంవత్సరమునకు 4½% వడ్డీతో 1961-62 సం నుండి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 17 పట్టణాల నిటిసప్లయి స్కీముకు శక | 75 00 | 72 49 | సంవత్సరమునకు 4½% వడ్డీతో 30 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 18 విద్యుచ్ఛక్తి సౌకర్యవిస్తరణకు | 87 82 | 87 82 | 1961-62 సం తో ప్రారంభించి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి మొదటి ఐదు సంవత్సరములకు వడ్డీలేదు ఆ తరువాత సం. కు 4½% చొ వడ్డీ చెల్లించాలి |
| 19. వ్యవసాయ ప్రయోజనాలకై మధ్య దీర్ఘ కాలిక ఋణములు | 20 00 | 12 42 | సంవత్సరమునకు 3⅝% వడ్డీతో 5 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 20. కాకినాడ, అనంతపురం ఇంజనీరింగు కళాశాల విద్యార్థులకు వసతి గృహాల నిర్మాణమునకు | 4 00 | 3 76 | వడ్డీ లేదు. 33 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |

'క' పట్టిక తరువాయి

| (1) | | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 21 | అనంతపురం మార్కెటు కమిటీకి గిడ్డంగి ఉంగడ స్థలము నిర్మాణమునకు | 2 00 | 1 75 | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డితో 15 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 22 | [illegible] మార్కెటు కమిటీకి మధ్య దీర్ఘకాలిక ఋణం | 2 00 | | 195[illegible] సం లో తిర్చి వేయబడినది |
| 23 | చేనేత పనివారిలో సహకారభావం స్ఫురింపజేయుటకు | 10 00 | 9 35 | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డితో 20 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 24 | సహకారాభివృద్ధికి పైలట్ ప్రాజెక్టు | 10 7[illegible] | 9 6[illegible] | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డితో 15 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 25 | [illegible] | 1 25 | 1 25 | 1961–62 సం నుండి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. మొదటి ఐదు సంవత్సరములకు వడ్డీ లేదు ఆ తరువాత సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డి చెల్లించాలి |
| 26 | [illegible] పరిశ్రమ | 3 01 | 0 0[illegible] | సంవత్సరమునకు $4\frac{1}{4}$% వడ్డీతో 15 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 27. | చేనేత వస్త్రపరిశ్రమాభివృద్ధికి | 41 [illegible]0 | [illegible]9 80 | వడ్డిలేదు 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 28 | పరిశ్రమాభివృద్ధి విస్తరణ ప్రణాళిక | [illegible] 0[illegible] | | 1956–57 సం లో తీర్చి వేయబడినది |

క ' పట్టిక (తరువాయి)

| | (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 29 | ఆర్థిక అవసరాల నిమిత్తం అడ్వాన్సులు | 400 00 | | సంవత్సరం ముగిసేలోగా తీర్చివేయబడింది |
| | | 1,988 52 | 1,255 61 | |
| | | 1956-57 | | |
| 1 | పబ్లిక్‌వర్క్సు స్వల్పనీటి పారుదల ప్రణాళిక | 4 32 | 2 80 | సంవత్సరమునకు 4% వడ్డీ చొప్పున 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 2 | పండ్ల ఉత్పత్తి అభివృద్ధి ప్రణాళిక | 3 00 | | 1957-58 సం॥లో తీర్చివేయబడినవి |
| 3 | పాతపండ్ల తోటలను పునరుద్ధరించుటకై పండ్లఉత్పత్తి దారులకు ఎరువులు సరఫరా చేయుటకై | 1 50 | | |
| 4 | అమోనియం సల్ఫేటు కొనుగోలు | 79 27 | 79 27 | ఒకేమొత్తంగా 18 నెలలలో తీర్చాలి 15 నెలలకు మించకుండా సంవత్సరమునకు 3 1/8% చొ వడ్డీ చెల్లించాలి |
| | పంపకములకు | 157 59 | | |
| 5 | కమ్యూనిటీ డెవలప్‌మెంటు కార్యక్రమం | 20 00 | 18 68 | సంవత్సరమునకు 4 1/8% వడ్డీ చొ॥ 12 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| 6 | జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం | 3 57 | 3 33 | |
| 7 | ప్రభుత్వ సహాయముపొందు పారిశ్రామిక గృహ ప్రణాళిక | 1 80 | 1 79 | సంవత్సరమునకు 4 1/4% వడ్డీతో 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |

'క' పట్టిక — వివరాలు —

| (1) | (2) | (4) | (4) |
|---|---|---|---|
| 8. స్వల్పాదాయ వర్గాల గృహ నిర్మాణ ప్రణాళిక | 8 94 | 7 15 | అప్పు తీసుకున్న తేది తర్వాత 2 సంవత్సరముల నుండి సంవత్సరానికి $4\frac{1}{4}$% వడ్డీతో రు 3 [illegible] లక్షలు 30 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి అప్పు తీసుకున్న తేదీనుండి 3 సం లలోగా రు 5 55 లక్షలు సంవత్సరానికి $3\frac{1}{4}$% వడ్డీతో తీర్చాలి |
| 9 విశాఖపట్నంలో పారిశ్రామిక ఎస్టేటు స్థాపించుటకు | 7 50 | 7 50 | సంవత్సరానికి $4\frac{1}{2}$% వడ్డీతో అప్పు తీసుకున్న తేది తరువాత రెండవ సంవత్సరం నుండి 20 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 10 చిన్నతరహా పరిశ్రమలకు | 3 45 | 3 45 | సంవత్సరమునకు 4% వడ్డీతో అప్పు తీసుకున్న తేదీ తరువాత రెండవ సంవత్సరమునుండి 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |
| | 0 84 | 0 84 | సంవత్సరమునకు 4% వడ్డీతో ఆఖరు వాయిదా అప్పు తీసుకున్న తేదీ నుండి 10 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి. |

'క' పట్టిక (తిరువాయి)

| | (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|---|
| 11 | క్షామప్రాంతాల శాశ్వతాభివృద్ధి కార్యక్రమాలకు | 146 00 | 146 00 | సంవత్సరమునకు 4 1/2% వడ్డీతో 1962_63 సం॥ నుండి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి |
| 12 | వరద నిరోధక ప్రణాళికలకు | 13 00 | 13 00 | 1962_63 సం॥ నుండి 25 సమాన సంవత్సర వాయిదాలలో తీర్చాలి మొదటి 5 సం॥లకు వడ్డీ లేదు ఆ తరువాత సం॥కు 4 1/2% చొ॥ వడ్డీ చెల్లించాలి |
| 13 | భూమిసాగు (కాలనైజేషన్) ప్రణాళిక | 0 05 | 0 05 | 1957_58 సం॥లో తీర్చివేయబడినది. |
| 14 | చిన్న మొత్తాల పొదుపు వసూళ్లలో వాటా ప్రణాళిక | 39 50 | 39.50 | పది సంవత్సరముల తరువాత ఒకే మొత్తముగా తీర్చాలి. సంవత్సరమునకు 4% చొ॥ ప్రతి సంవత్సరము వడ్డీ చెల్లించాలి |
